# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
సోమవారం 11, ఆగస్టు 2025 | 16 పేజీలు







## సాగర్ ఎడమ కాలువకు గండి

కళ్ళు మూసుకున్న అధికారులు

గేట్లు మూసివేసి నీళ్లు వదిలారు

కుంచపత్తి వద్ద తెగిపోయిన కాలువ

వరదకు కొట్టుకుపోయిన వరి పొలాలు



# సీతారామతో ఉమ్మడి జిల్లా.. సస్యశ్యామలం

మధిర ఆగస్టు 10 ప్రభాతవార్త : మధిర నియోజకవర్గ పరిధిలోని సాగర్ ఆయకట్టు చివరి భూములకు రెండో జోన్ పరిధిలో సాగునీటి అందించేందుకు గాను రూ.630 కోట్ల అంచనాతో నిర్మించనున్న జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. వంగవీడు గ్రామంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు.


2 లో..


ప్రతి నీటి బొట్టు సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం

రూ.630 కోట్లతో జవహర్ లిఫ్ట్ స్కీంకు భూమి పూజ చేసిన భట్టి విక్రమార్క

ఈనెల 15 నుండి భూభారతి పూర్తిస్థాయిలో అమలు

అర్హులైన ప్రతి కుటుంబానికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు:పొంగులేటి

ప్రజా ప్రభుత్వం ఏర్పాటు లో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ శ్రేణుల కృషి త్యాగం: ఉత్తంకుమార్ రెడ్డి

పెండింగ్ లో ఉన్న రహదారులన్నిటిని నిర్మిస్తాం: కోమటిరెడ్డి

## సింగరేణి ఉద్యోగుల క్వార్టర్స్‌లో దొంగలు బీభత్సం


2 లో..


## రేవంత్‌రెడ్డి పెన్షన్ పెంచుడో .. గద్దె దిగి ఇంటికి పోవుడో.. తేల్చుకుందాం

-రేవంత్‌రెడ్డి పెన్షన్ పెంచడు .. కేసీఆర్ అడగడు

-చంద్రబాబును చూసి నేర్చుకోండి

-20 నెలలు ఎదురుచూశాం .. మా ఓపిక నశించింది

-సెప్టెంబర్ 13వ తేదీన ఛలో హైద్రాబాద్‌కు తరలిరండి

-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

భద్రాచలం, ప్రభాతవార్త :
పెన్షన్ పెంచుతామని ఆశ చూపి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందని .. 20 నెలలు ఎదురు చూసి ఓపిక నశించిందని .. ఇక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెన్షన్ పెంచుడో .. గద్దె దిగి ఇంటికి పోవుడో తేల్చుకుందామని పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ హక్కుల




16 లో..





# సీతారామతో ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, దశాబ్దాల కాలంగా వెనకబాటు గురైన మధిర నియోజకవర్గంలో ఈ ప్రాంత రైతంగానికి సాగర్ ఆయకట్టు కింద చివరి భూములకు నీరు అందించే బృహత్తర కార్యక్రమానికి తాను 12 ఏళ్ల క్రితం ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయదారిత ప్రాంతంగా ఉన్న నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తేనే అభివృద్ధి జరుగుతుందన్న లక్ష్యంతో నియోజకవర్గ పరిధిలో ప్రవహిస్తున్న కట్టలేరు, వైరా మున్నేరు నదులలో ప్రవహిస్తున్న నీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గడిచిన పదేళ్ల కాలంలో నాటి ప్రభుత్వం నియోజకవర్గంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నిరక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. తాను హామీ ఇచ్చిన మేరకు రెండో జోన్ కింద 30 గ్రామాల రైతాంగానికి 33 వేల ఎకరాల సాగుభూమికి నిరంధించేందుకు ఈ జవహర్ లిఫ్ట్ స్కీమును మంజూరు చేసుకోవడం తనకు గొప్ప అనుభూతిని ఆనందాన్ని కలగజేసింది అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పేరుతో ప్రస్తుతం తరలిస్తున్న ఎనిమిది టిఎంసిలకు అదనంగా మరో మూడు టీఎంసీల నీటిని తరలించుకునే చర్యలతో సాగర్ టేలండ్ ఎడారిగా మారనున్నదని, తక్షణమే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ లిఫ్ట్ ను నిలిపివేయాలని కోరారు. నీటి జలాల వినియోగంపై సీఎం రేవంత్ రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి చేస్తున్న పోరాటానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు పూర్తి మద్దతు ఇస్తామని కలబడతాం నిలబడతామని తెలిపారు. పోలవరం పేరుతో విభజన చట్టంలో లేని ముంపు మండలాలను ఏపీలో కలిపేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో గత సీఎం కెసిఆర్ చేసిన కుట్రలో ఆదివాసీ గిరిజన కుటుంబాలకు చెందిన రెండు లక్షల ఎకరాలకు పైగా సాగుభూమి నష్టపోయామని అన్నారు. ఆదివాసులు గిరిజనులపై ఏమాత్రం ప్రేమ ఉన్న మా ఏడు మండలాలతో పాటు రెండు లక్షల ఎకరాల సాగు భూమిని తిరిగి అప్పగించాలని డిప్యూటీ సీఎం ఏపీ సీఎంను కోరారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూబనకచర్ల ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకమని అన్నారు, బనకచర్ల రాయలసీమ లిఫ్ట్ ద్వారా కృష్ణ గోదావరి జలాల అదనపు వినియోగంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రిగా తాను పోరాటం చేస్తున్నామని ఎట్టి పరిస్థితులలో బనకచర్ల ప్రాజెక్టును కట్టనిచ్చేది లేదని తెలిపారు. రాష్ట్రంలో అతి తక్కువ పెట్టుబడితో ఎక్కువ సాగు బడికి వీలయ్యే ప్రాజెక్టులు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను నిర్మించడం గతంలో వాటికి మరమ్మతులు చేయడం జరుగుతుందని తెలిపారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు బాధ్యతలపై జస్టిస్ పిసిగోష్ ఇచ్చిన నివేదిక గత పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ నష్టానికి కారకులుగా పేర్కొంటూ నివేదిక ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జి ఇచ్చిన నివేదిక ఒక తీర్పు అని దీనిని విమర్శిస్తూ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం వారి అవివేకం అని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ కృషి రక్తం త్యాగం ఉన్నదని, అందుకే మంత్రివర్గంలో కీలకమైన శాఖలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు లకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కు ఖమ్మం జిల్లా కేంద్రంగా మారిందని ఎందుకు తాను కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నాయకులకు సాల్యూట్ చేస్తున్నానని ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి జిల్లాకు తాను ఇన్చార్జి మంత్రిగా చేయడం గొప్ప వరమని అన్నారు. రాష్ట్రంలో పేదవాని కలలను సాకారం చేయడంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో నిరక్ష్యానికి గురైన రాష్ట్రానికి ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించేందుకు కృషి జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని రహదారుల నిర్మాణాలను త్వరగా తిను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల కోసం నిత్యం ఆలోచించే భట్టి విక్రమార్క రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రిగా ఉండడం దీనికి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులంతా సమన్వయంతో చేస్తూ ఆర్థిక పరిస్థితులను గాడిలో పెట్టడం జరుగుతున్నదని అన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మిండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి ని పూర్తిస్థాయిలో పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ములుగుమాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా సర్వే నిర్వహించిన క్రమంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలపై చర్యలు తీసుకోవడానికి భూభారతి ద్వారా కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ భూమి పూజకు హాజరైన మంత్రులకు పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుండి ట్రాక్టర్లు ఆటోలు ఇతర వాహనాల ద్వారా పెద్ద ఎత్తున బహిరంగ సభకు హాజరై ఈ ప్రాంత రైతాంగ చిరకాల కోరికను నెరవేర్చినందుకు డిప్యూటీ సీఎం తో పాటు మంత్రులకు ప్రజలు నాయకులు తమ వర్షాతిరేకాలు నినాదాలతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా సత్తుపల్లి ఎమ్మెల్యేలు మాలోత్ రామదాసు నాయక్, మట్ట రాగమయి దయానంద్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, ఇరిగేషన్ రెవిన్యూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పెన్షన్ పెంచకుంటే గద్దె దిగిపో..

## చలో హైదరాబాద్ సమావేశంలో మందకృష్ణ

**ఇల్లందు, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని అన్ని వర్గాల పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం పింఛన్లను పెంచకపోతే వెంటనే గద్దె దిగిపోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 3న తలపెట్టిన చలో హైదరాబాద్ మహా గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం సన్నాక సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికీ పింఛన్లను పెంచలేదన్నారు. దీంతో అర్హులైన పేదవర్గాలు ఒక్కొక్కరు 40 వేల రూపాయల వరకు నష్టపోయారు అన్నారు. ఇకముందు ఇంకా నష్టం జరగవద్దు అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తాడోపేడో తేల్చుకోవడానికి ఎంఆర్పీఎస్ ముందుకొచ్చిందన్నారు. వికలాంగులు, చేయిత పింఛన్ దారుల మహా గర్జన పేరుతో సెప్టెంబర్ 3న, హైదరాబాదులో జరగనున్న మహాసభకు లక్షలాదిగా తరలిరావాలన్నారు. పోరాటం చేయకపోతే పింఛన్ పెంచే అవకాశం లేదని స్పష్టం చేశారు. పింఛన్ పెంచకపోయినా ఎవరు ప్రశ్నించడం లేదని ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీ అయిన బిఆర్ఎస్ మోనంగా ఉందన్నారు. అందుకే అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 3న జరగనున్న మహాగర్జన సభలోపు పింఛన్లను పెంచకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దె దిగడం ఖాయమని హెచ్చరించారు. ఈ మహా గర్జన సభకు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, పింఛన్లు పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు మెంతిన వసంతరావు, మచ్చ ఏడుకొండలు, జినక ఇస్తారి, సర్వేష్, అమ్మి, ప్రభాకర్, వెంకన్న, రాజకుమార్ తదితరులు ఉన్నారు

# సాగర్ ఎడమ కాలువకు గండి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

నీటిపారుదల శాఖ అధికారులు కళ్ళు మూసుకున్నారు ఎడమకాలపై దించి ఉన్న గేట్లను ఎత్తకుండానే నీటిని విడుదల చేయడంతో ఒక్కసారిగా కాలువ గండిపడి వందలాది ఎకరాల్లో సాగులో ఉన్న వరి పంటకు నష్టం జరిగింది వేంసూరుమండలం కుంచపర్తి వద్ద ఆదివారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటుచేసుకుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు నాగార్జునసాగర్ జలాశయం నిండిపోవడంతో పాలేరు రిజర్వాయర్కు నీటిని విడుదల చేశారు దీంతో పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని ఇటీవల సాగర్ ఎడమ ప్రధాన కాలువకు వదిలారు మంత్రులు అట్టహాసంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు కానీ అధికారులు నిరక్ష్యం వహించడం వలన కనీసం నీళ్ళు వదిలే సమయంలో కాలువలను పరిశీలించి ఎక్కడెక్కడ గేట్లున్నాయి వాటి పరిస్థితి ఏంది అనే విషయాన్ని కూడా పరిశీలించకపోవడంతో సాగర కాలువకు గండి పడింది ఈ సంఘటన పూర్తిగా ఇరిగేషన్ శాఖ అధికారుల నిరక్ష్యంగానే చెప్పుకోవచ్చు వరి నాట్లు వేసే సమయంలో ప్రధాన కాలువకు గండిపడటంతో ఈ ప్రాంతంలో రైతాంగం ఆందోళన చెందుతున్నారు అంతేగాక వందలాది ఎకరాల్లో వేసిన వరి పైరు కొట్టక పోయింది సత్వరమే గండిని పూడ్చి నీటిని తిరిగి విడుదల చేయాలని ఆయకట్టు రైతులు కోరుకుంటున్నారు అలాగే గత దశాబ్ద కాలంగా సాగరు ఎడమ ప్రధాన కాలువకు ఎలాంటి మరమత్తులు చేయలేదు. దీంతో కాలువపై ఉన్న యూటలు మేజర్లు మైనర్లు ఆనవాళ్లు కోల్పోయి నీటి ప్రవాహానికి ఆటంకంగా మారాయి ప్రధాన కాలువ చెట్లు ముళ్ళ పొదలతో నిండిపోయిందిదీంతో కాలువల్లోనీరు సక్రమంగా ప్రవహించడం లేదు ఒకవైపు కాలువల పరిస్థితి ఇలా ఉంటే అధికారులు నీళ్లు వదిలి కళ్ళు మూసుకొని ఉండటంతో గండి పడింది నీళ్లు విడుదల చేసే సమయంలో కాలువపై ఎక్కడెక్కడ మేజర్లు ఉన్నాయి ఎక్కడెక్కడ మైనర్లు ఉన్నాయి ఎక్కడెక్కడ లాక్కులు ఉన్నాయనే విషయాన్ని కూడా పరిశీలించకుండా విడుదల చేయటం అధికారుల నిరక్ష్యం నిరక్ష్యానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు నీటిపారుదల అధికారులు ఇంతటి నిరక్ష్యంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకొని కాలువకు తక్షణమేనీటిని విడుదల చేయాలని గండి పడిన కాల్వకు మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు

# సింగరేణి ఉద్యోగుల క్వార్టర్స్‌లో దొంగలు బీభత్సం

**ఆరు ఇళ్లల్లోతాళాలు పగలగొట్టి బంగారం వెండి నగదు చోరీ....**

**క్వార్టర్స్ ను పరిశీలించిన క్లూస్ టీం, వేలుముద్రల నిపుణులు...**

**దొంగల కోసం మూడు ప్రత్యేక బృందాలుఏర్పాటు : సిఐ శ్రీహరి...**

**సత్తుపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి క్వార్టర్స్ లో ఆదివారం తెల్లవారుజామున క్వాటర్స్ లో లేని ఉద్యోగుల ఇళ్లలో తాళాలు పగలగొట్టి బంగారం వెండి నగదు దోచుకెళ్ళి దొంగలు బీభత్సం సృష్టించారు. సెలవుదినాలు కావడం వల్ల ఉద్యోగులు ఇళ్లకు తాళాలు వేసి ఇతర గ్రామాలకు వెళ్ళటంతో దొంగలు ఈ ఇల్లను టార్గెట్ చేసి వేసిన తాళాలు పగలగొట్టి ఇళ్లలోని బంగారం వెండి నగదు దోసుకెళ్లారు. క్వార్టర్స్ చుట్టూ ప్రహరి ఉన్నప్పటికీ పైన పెన్సింగ్, వైర్లను దొంగలు కట్ చేసి గోడ దూకి క్వార్టర్స్ లోకి వచ్చిన దృశ్యాలను సిసి కెమెరాఫుటేజీ ద్వారా పోలీసులు కాలనీవాసులు గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు ముగ్గురు లేదా నలుగురు ముఖాలకే మాస్కులు ధరించుకొని ఈ దొంగతనాలకే పాల్పడ్డట్టు ఆ దృశ్యాలను బట్టి తెలుస్తుంది. ఈ క్వాటర్స్ లో ఎం సి మోడల్ బ్లాకుల్లో మూడు ఇళ్లలో, ఎండి బ్లాక్ లో మూడు ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు దొరబడ్డారు.



చోరీకి గురైన ఈ క్వార్టర్స్ లో బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం, అశోక్ ఇంట్లో నాలుగు తులాలు బంగారం అరకేజీ వెండి, అఖిల్ ఇంట్లో మూడు తులాల బంగారం అరకేజీ వెండి 7వేల రూపాయలు నగదు, సేలం రాజు ఇంట్లో 20000 రూపాయలు నగదు ఎండి సాదిక్ ఇంట్లో నాలుగు తులాల బంగారం 40, తులాలు వెండి కాంతి సుధాకర్ ఇంట్లో 30 వేలు నగదు, నసీంఖాన్ ఇంట్లో 20 తులాల వెండి చొప్పున గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్లల్లో తాళాలు పగలగొట్టి దో సుకెళ్లినట్లు బాధితులు విలేకరులకు తెలిపారు. ఇదే తరహాలో ఈ క్వార్టర్స్ లో గత ఆరు నెలల క్రితం 8 ఇళ్లలో దాదాపు కోటి రూపాయలు విలువచేసే బంగారం వెండి నగదు దొంగలు దోచుకెళ్లి ఆనాడు బీభత్సం సృష్టించారు. నేటికీ చోరీకి గురైన సొత్తు బాధితులకు రికవరీ కాకపోవటంతో, మరలా రెండోసారి ఇదే తరహాలో దొంగలు బీభత్సం సృష్టించడంతో క్వార్టర్స్ లో నివాసం ఉంటానికి ఉద్యోగస్తులు కుటుంబాలు భయాందోళనలకు గురవుతున్నారు. దొంగలు కోసం మూడు బృందాలు ఏర్పాటు సీఐ... సింగరేణి క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న ఉద్యోగులు లేని ఇళ్లల్లో తాళాలు పగలు కొట్టి చోరీకి పాల్పడ్డ సమాచారం తెలుసుకున్న సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తన సిబ్బందితో హటావోటిన ఆదివారం ఉదయం వెళ్లి క్వార్టర్స్ ను పరిశీలించారు. దొంగతనం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం నుంచి క్లూస్ టీము, వేలిముద్రల నిపుణుల బృందం చోరీకి గురైన క్వార్టర్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ దొంగతనానికి పాల్పడ్డ గుర్తు తెలియని వ్యక్తులు సీసీ కెమెరాలు పూటేజేల్ ప్రకారం ముగ్గురు లేదా నలుగురు వ్యక్తులు ఉండొచ్చని సీఐ అనుమానం వ్యక్తం చేశారు. వీరిని పట్టుకోవటానికి ఎస్ఐ ఆధ్వర్యంలో 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఐ శ్రీహరి ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. గతంలో ఒక దప ఇదే తరహాలో దొంగతనాలకు పాల్పడ్డ సంఘటన దృష్ట్యా ఇళ్లల్లో కుటుంబీకులు జాగ్రత్త పడ్డారని తక్కువ మొత్తంలోనే చోరీకి గురైనట్లు సిఐ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తునట్లు సిఐ శ్రీహరి తెలిపారు.

# త్వరలో మీ సేవ ఆపరేటర్లకు వెల్ఫేర్ బోర్డు అమలు

**- మీ సేవ సమస్యలు పరిష్కారం కానప్పుడు పదవికి రాజీనామా చేస్తా**

**- టిజిఎంఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్**

*తల్లాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త*



మీ సేవ ఆపరేటర్ల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టిజిఎంఎఫ్ పనిచేస్తుందని, సమస్యలు పరిష్కారం కానప్పుడు తన పదవిని వదులుకుంటానని టిజిఎంఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ అన్నారు. ఆదివారం ఖమ్మంలో ఐఎంఏ ఫంక్షన్ హాల్లో మీ సేవ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు



కామిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదమూడు సంవత్సరాల నుండి మీ సేవ నిర్వాహకుల సంక్షేమం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు జరుగుతుందని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ వివిఎల్ఎలకు వెల్ఫేర్ బోర్డు అమలుకానుందని, తద్వారా కార్మికుల సంక్షేమం కోసం ఉన్న హక్కులు మీ సేవ నిర్వాహకులకు కూడా అందుతాయని, ఎన్నో ఏళ్ళ నుండి తమ సంఘం సభ్యులు పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. అలాగే దశాబ్ద కాలం నుండి మీ సేవ నిర్వాహకులకు కమీషన్ కూడా పెంచడం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్వరలోనే పెరగనున్నాయని శంకర్ స్పష్టం చేశారు. గతంలో కొత్త మీ సేవలు, ఆధార్ నిర్వాహకులపై వేసిన అపరాధ రుసుములపై హైకోర్టులో పిటిషన్లు వేసి మీ సేవల పక్షాన రాజీలేని పోరాటాలు చేయడం ద్వారానే సాధ్యమైందని మీ నమ్మకంతోటే నేను ఈ స్థాయిలో ఉన్నానని, మీ సమస్యలు పరిష్కారం కానప్పుడు పదవిని వదులుకుంటానని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎండి. మోహిద్ మాట్లాడుతూ సీఎస్‌ఈలకు మీ సేవ సర్వీసులు ఇవ్వడం కోసం ఎంఒయు కుదుర్చుకున్నట్లు తమకు తెలియడంతో మూడు రోజుల పాటు బైరా శంకర్ నాయకత్వంలో నిర్విరామ కృషి ఫలితంగా ఒప్పందాన్ని అమలుచేయకుండా వెనక్కి తగ్గారని, కొందరు ద్రోహులు దీనిని సమర్థించారని ధ్వజమెత్తారు. రాష్ట్ర నాయకుడు బూరుగు ముఖేష్ మాట్లాడుతూ ఇటీవల ఆధార్ సర్వీస్‌లకు సంబంధించి యుఐడి ఐడి అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారని, అవగాహన లేకుండా ఆపరేటర్లు బంధు ప్రీతి వల్లో, స్నేహితుల వల్లో ఆధార్ తీయడం ద్వారా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, భవిష్యత్తులో ఆధార్ మరింత కఠినతరం కానుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మీ సేవ లీగల్ సెల్ నాయకులు రాయల ఉదయ్, కామిశెట్టి శ్రీనివాసరావు, జాజం శ్రీనివాసరావు, ఎన్. వేణుగోపాల్‌రెడ్డి, బి. సీతయ్య, సంక్రాంతి చంద్రశేఖర్, ఎండి. బహదూర్, వి. లక్ష్మారెడ్డి, షేక్ ఆయేషా, తూమాటి మధు, చిర్రా నాగయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మీ సేవ అసోసియేషన్ అధ్యక్షుడిగా కామిశెట్టి, కార్యదర్శిగా జాజం

*తల్లాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త*



మీ సేవ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కామిశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జాజం శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన మీ సేవ అసోసియేషన్ జిల్లా కమిటి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్, ప్రధాన కార్యదర్శి ఎండి. మోహిద్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా కుర్రా అనిల్‌కుమార్, కోశాధికారిగా ఎండి. బహాదూర్, ఉపాధ్యక్షులుగా రామిని వెంకటేశ్వర్‌రెడ్డి, పి. అచ్యుత్, తూమాటి మధు, యరమల శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా నల్లపురెడ్డి శిరీష వేణుగోపాల్, గద్దె సౌమ్య వినయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా చిర్రా నాగయ్య, కొణతం కాశేశ్వరరెడ్డి, వేములపల్లి అశోక్, గౌరవ సలహాదారులుగా బి. సీతయ్య, బి. ఆనంద్, మహిళా కార్యదర్శిగా షేక్ ఆయేషాతో పాటు షేక్ రంజాన్ అలీ, యంగల రవికుమార్ ఎన్నికైనట్లు వారు తెలిపారు.

# సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గోల్ మాల్

**విచారణ జరుపుతున్న పోలీసులు**

*కోదాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

కోదాడ నియోజకవర్గంలో సీ ఎం రిలీఫ్ ఫండ్ స్కాం బయటపడింది. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం వున్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే పీ ఏ గా చెప్పుకున్న ఒక వ్యక్తి తో పాటు కొందరు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈ స్కాం లో ఉన్నట్లు సమాచారం. తమకు ఆర్థిక సహాయం కావాలని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులు మంజూరైన తరువాత లబ్ధిదారులకు కాకుండా వారి పేర్లు, ఇంటి పేర్లతో సరిపోయే వేరే వ్యక్తులకు ఆ చెక్కులను ఇచ్చి వారితో ఆ మొత్తాన్ని డ్రా చేసుకొని వాటాలు వేసుకొని పంచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ వ్యవహారంలో సెక్రటేరియట్ కు చెందిన ఒక ఉద్యోగి ప్రమేయం కూడా ఉన్నదని, చెక్కులు మంజూరయ్యే సమయంలో లబ్ధిదారుల వివరాలను ఆయన ఇక్కడి వ్యక్తులకు చేరవేసేవాడని సమాచారం.

దీనితో ఎం ఎల్ ఏ క్యాంప్ కార్యాలయంలో పని చేసే వారు లబ్ధిదారుల పేర్లు, ఇంటి పేర్లతో సరిపోయే వ్యక్తుల వివరాలు వెతికి పట్టుకొని వారికి కొంత మొత్తం ఆశ చూపి వచ్చిన చెక్కులను నకిలీ లబ్ధిదారులకు అందించేవారు. చెక్కులు డ్రా చేసిన తరువాత వాటాలు వేసుకుని పంచుకున్నారు. ఈ విధంగా సింగారం కు చెందిన ఒక వ్యక్తి పేరిట మంజూరైన చెక్కును ఏకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగ్గయ్యపేట మండలం బూదవాడ కు చెందిన వ్యక్తి తో డ్రా చేయించారు. ఈ తంతు 2020 కరోనా సమయం నుండి జరుగుతున్నదని సమాచారం.

కరోనా సమయంలో సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు మంజూరీ లో జాప్యం జరగడంతో అక్రమార్కులు ఇదే అవకాశంగా తీసుకుని ఈ దందా కు తెరలేపారు. సీ ఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొని సంవత్సరం గడిచిన చెక్కులు రానివారు క్యాంప్ కార్యాలయంలో సంప్రదిస్తే మీకు చెక్కులు రాలేదు, త్వరలోనే వస్తాయని చెప్పేవారు. ఈ విధంగా వారు గత 4 సంవత్సరాల్లో 100 కి పైగా చెక్కులను డ్రా చేశారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ స్కాం విలువ సుమారు కోటి యాభై లక్షలకు పై ఉందని సమాచారం. ఈ క్రమంలో తమకు చెక్కులు రాని కొందరు దరఖాస్తుదారులు ఇటీవల ప్రస్తుత ఎం ఎల్ ఏ పద్మావతి కి ఫిర్యాదు చేయడం తో చెక్కుల గోల్ మాల్ విషయం బయటపడింది. కాగా ఇప్పటివరకు ఎన్ని చెక్కులు ఇలా డ్రా చేశారు, ఎంత మొత్తం దుర్వినియోగం చేశారనే విషయం ఇంకా నిర్ధారణ కాలేదు. చెక్కుల గోల్ మాల్ విషయం బయటకు తెలియడం తో గతంలో సీ ఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొని చెక్కులు రానివారు తమ వివరాలతో క్యాంప్ ఆఫీసుకు వెళుతున్నారు.

దీనిపై ఇప్పటికే పోలీసులు ప్రాథమికంగా విచారణ ప్రారంభించారని, బీ ఆర్ ఎస్ కు చెందిన నాయకుల ప్రమేయం పై విచారణ జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే కొందరిని అదుపులోకి తీసుకొని రహస్యంగా విచారణ జరుపుతున్నారని, ఈ స్కాంలో ఇంకా ఎవరెవరు ఉన్నారనే విషయం పై దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. మొత్తం ఈ వ్యవహారం కోదాడ నియోజకవర్గం లో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఆసుపత్రులలో చికిత్స పొంది, ఆర్థికంగా నిస్సయ స్థితిలో ఉన్నవారి చెక్కులను నకిలీ పేర్లతో కాజేయడం పట్ల లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

### చోరీ కి యత్నం

*అశ్వాపురం(ప్రభాత వార్త*

స్థానిక హెవీ వాటర్ ప్లాంట్ కాలనీలో దొంగతనానికి యత్నం అశ్వాపురం హెవీ వాటర్ కాలనీలో డి1 క్వార్టర్స్ కు చెందిన ఎంత్రపాటి అజయ్ కుమార్ గారి ఇంటిలో నిన్న తెల్లవారు జామున దొంగలు దొంగతనానికి ప్రయత్నించారు. అయితే కాలనీ సెక్యూరిటీ సిబ్బంది మరియు అశ్వాపురం నైట్ పెట్రోలింగ్ పోలీస్ పార్టీ సకాలంలో స్పందించి సంఘటన స్థలానికి చేరుకోగానే దొంగలు వీరిని చూసి పారిపోయారు. దీనికి సంబంధించి కేసు నమోదు చేయడమైనది. ప్రజలందరూ ఎక్కువ మొత్తంలో డబ్బు గాని విలువైన వస్తువులు గాని ఇంటిలో ఉంచకోకుండా బ్యాంకు లాక ర్ లో భద్రపరచగలరని,అలాగే తాళం వేసి ఊరికి గాని బయటికి గాని వెళ్ళినప్పుడు తెలిసిన వారికి తగు సమాచారం అందించగలరని అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి మండల ప్రజలకు తెలిపారు.

### అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పట్టుకున్న ఎస్సై

*.వైరా ఆగస్టు 10 ప్రభాతవార్త*



వైరా మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్ర నుండి రవాణా చేస్తూన్న ఇసుక లారీ ని వైర పోలీసులు ఈరోజు ఉదయం పట్టుకున్నారు. ఎస్ ఐ పుష్పాల రామారావు కథనం ప్రకారం ఈరోజు ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా తల్లాడ వైపు నుండి వైర వైపు వస్తున్న త్రి 27 గ్రి2497 లారీ ని తనిఖీ చేయగా ఇసుక లోడ్ ఉండగా ఎటువంటి అనుమతి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడముతో వాహనమును స్వాధీనం చేసుకొని వాహన డ్రైవర్ బాలకృష్ణ,యజమాని వెంకటేశ్వర రావు,ఇట్టి రవాణాకు సహకరిస్తున్న వైరా కు చెందిన బానోత్ కృష్ణ పై కేసు నమోదు చేశారు. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమముగా ఆంధ్ర నుండి ఇసుక రవాణా జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఎస్సై హెచ్చరించారు..

# కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు రైతు భీమా కొరకు దరఖాస్తు చేసుకోండి

**మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి.తాజుద్దీన్**

*తల్లాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త*



కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు రైతు భీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం డి.తాజుద్దీన్ వెల్లడించారు. ఈ సందర్భంగా 2025 జూన్ 5 లోపు భూ భారతి పోర్టల్ ద్వారా ధృవీకరించిన నూతన పట్టాదార్ పాస్ బుక్/ఆర్ఎఫ్ ఆర్ పట్టా పొంది ఉన్న రైతులు రైతు భీమా కొరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తు సమర్పించడానికి రైతు వయస్సు ఆధార్ కార్డును అనుసరించి 1859 సంవత్సరాల మధ్య ఉండాలని 14081966 నుండి 14082007 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే సంబంధిత ఏఈఓను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సమర్పించడానికి ఆఖరి తేది ఆగస్టు 13, 2025 దరఖాస్తు ఫారంతో పాటు భూమి పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు, నామినీ యొక్క ఆధార్ కార్డు జతపరిచి రైతు స్వయంగా వచ్చి సమర్పించాలని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు వారి వివరాలను సరిచేసుకుని, ఏవేని మార్పులు చేర్పులు లేదా నామిని మార్పు మొదలైనవి ఉంటే ఆగస్టు 12, 2025 లోగా ఏఈఓలను సంప్రదించాలని ఎండి.తాజుద్దీన్ తెలిపారు.

### వ్యక్తి అదృశ్యం!! కేసు నమోదు

*దమ్మపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:*

దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యం కాగా కేసు నమోదు అయిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. మండల పరిధిలోని మందలపల్లికి చెందిన ధరావత్ రాము అనే వ్యక్తిమద్యానికి బానిసై కుటుంబం పట్ల బాధ్యతారాహిత్యంగా ఉంటున్నాడు. ఈ క్రమంలోరాము భార్య భవాని శనివారం అతన్ని తిట్టడంతో సాయంత్రం సమయంలో ఇంటినుండిబయటకు వెళ్ళి తిరిగి రాలేదు. మందలపల్లి బస్టాండ్, ఇతర ప్రాంతాల్లోవెతికిన కుటుంబ సభ్యులు ఆచూకి లభ్యం కాకపోవడంతో పోలీస్ స్టేషన్‌లోఫిర్యాదు చేశారు. రాము భార్య భవాని ఫిర్యాదు మేరకు ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బంజారాలను విస్మరిస్తే మూల్యం తప్పదు..

**-అంతర్జాతీయ గిరిజన దినోత్సవం నాడే వివక్ష**

**-33 తెగల్లో ఒక్క తెగకే సమాచారం..**

**-సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ నరేష్ నాయక్**



సారపాక, ప్రభాతవార్త :

బంజారా లను విస్మరిస్తే రాష్ట్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని..సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ నరేష్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. అంతర్జాతీయ ఆదివాసీ గిరిజన దినోత్సవాన్ని ప్రభుత్వం సలహా సూచనమేరకే ఐఏఎస్ఐ అధికారి అయిన ఐటీడీఏ పీవో ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఒకే ఒక్క సామాజిక వర్గానికి సమాచారం ఇచ్చి.., తూతూ మంత్రంగా నిర్వహించుకున్నారని ఆరోపించారు. బంజారా జాతిపై కక్ష తీర్చుకునే ధోరణితో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక సంఖ్యలో ఉన్న లంబాడీల పట్ల ప్రభుత్వ అధికారులతో పాటు పాలకుల కూడా తీవ్ర వివక్ష చూపుతోందని ఆగ్రహించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో లగచర్ల ప్రాంతంలోని బంజారా రైతుల నుంచి భూములను అక్రమంగా లాక్కోవడం కోసం ప్రయత్నిస్తే ప్రతిఘటించిన లంబాడీలపై కేసులు మోపిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కి దక్కిందని, లంబాడాలు ప్రశ్నిస్తున్నారని ఏకైక కారణంతోనే ప్రభుత్వాలు వారిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాలు, అధికారులు తప్పు చేసినప్పుడు తప్పకుండా ప్రశ్నించే హక్కు దేశంలో నివసించే ప్రతి ఒక్కరికి ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ హక్కును బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా కల్పించారని పేర్కొన్నారు. గతంలో కూడా భద్రాచలంలో గిరిజన మ్యూజియం నిర్మాణం విషయంలో కూడా లంబాడీలకు తీరని అన్యాయం చేశారని, లంబాడి వేషధారణకు సంబంధించిన, వస్త్రధారణకు సంబంధించిన, ఆహారాలు వాటిలకు సంబంధించిన ఎలాంటి వస్తువులను ఇక్కడ ప్రదర్శనకు ఉంచలేదని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు కూడా పాలకులు చెప్పినట్లు చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా పాలకుల్లో మార్పు రాకపోతే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో తప్పకుండా తగిన గుణపాఠం హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాలతో పాటు జాతి ప్రయోజనాలు కూడా సేవాలాల్ సేనకు ముఖ్యమేనని జాతికి అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని పేర్కొన్నారు.

# ప్రపంచ గిరిజన దినోత్సవం విజయవంతం అవ్వడం హర్షణీయం

**-కృషి చేసిన వారందరికి శుభాభినందనలు**

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆదివాసి గిరిజన గూడెంలలో మరియు మండల గ్రామీణ ప్రాంతాలలో నివసించే ఆదివాసి గిరిజనులు ప్రపంచ ఆదివాసి దినోత్సవం పండుగ వాతావరణంల జరుపుకొని ఆదివాసుల ఐక్యతకు నాందిపలికేలా కార్యక్రమం నిర్వహించు కోవడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులకు, సిబ్బందికి, ఆదివాసి పెద్దలకు ,వివిధ గిరిజన సంఘాల నాయకులకు, గిరిజన యువతి యువకులకు, మహిళా ఉద్యోగస్తులకు ప్రత్యేక శుభాభినందనలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం విజయవంతం చేయడానికి నియమించబడ్డ ఐటీడీఏ యూనిట్ అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, వార్డెన్లు, ఆదివాసి గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు, తక్కువ సమయంలోనైనా వారికి అప్పగించిన పనిని చాలా బాధ్యతగా నిర్వహించారని, వేడుక నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేశారని అన్నారు. శనివారం నాడు మహనీయుల విగ్రహాలకు శ్రద్ధాంజలి ఘటించిన దగ్గర నుండి ఆదివాసి భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ సంస్కృతిక బృందాలతో కన్నుల పండుగల నృత్యాలతో ఐకమత్యంగా కలిసి వచ్చి అతిథుల ప్రసంగాన్ని బాధ్యతగా వీక్షించి, వారిలోని ఉత్సాహాన్ని తెలపడం చాలా సంతోషం కలిగించిందని అన్నారు. ఈ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, అనధికారులకు, గిరిజన మహిళలకు, గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఇదే ఉత్సాహంతో ఆదివాసుల ఐక్యతను చాటుకుంటూ ముందుకు సాగాలని, మహనీయు ల ఆశయాలను పోరాటాల స్ఫూర్తితో ముందడుగు వేయాలని ఆయన కోరారు.

# పర్ణశాలను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ మంత్రి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





భద్రాచల దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పర్ణశాలలోని శ్రీ సీత రామచంద్ర స్వామి వారి దేవాలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్ణశాల విశిష్టతను మంత్రికి ఆలయ వేద పండితులు వివరించారు. ఆలయం పక్కనే ఉన్న కుటీరాన్ని మంత్రి తిలకించారు. ఆయన వెంట దుమ్ముగూడెం సీఐ అశోక్ ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్, పలువురు ఆలయ సిబ్బంది, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# పసర లో సెంట్రల్ లైటింగ్ ఉన్న విద్యుత్ వెలుగులు సున్నా

**- బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** : పసర 163 వ జాతీయ రహదారి, గత మూడు నెలలుగా పసర చౌరస్తా నుంచి చీకటి పడితే చాలు నిర్లక్ష్యపు, చీకటి రాజ్యమేలుతుందని,గత కొన్ని నెలల క్రితం నూతనంగా సెంట్రల్ లైటింగ్ ను,పసర పి.ఎస్.ఆర్. గార్డెన్స్ పరిధి వరకు ఏర్పాటు చేశారని, ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన రైతన్నల పార్టీ అంటేనే కాంగ్రెస్ పార్టీని చెప్పే నేతలు రాత్రివేళ గ్రామం లో పాదచార్యులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తెలిపారు. ఆదివారంమీడియాతో జంపన్న మాట్లాడుతూ మంత్రి సీతక్క నిత్యం ఇదే రహదారిలో ప్రయాణిస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. కనీసం ప్రజల ప్రాణాలు, భద్రత పణంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇది క్షమించరాని నిర్లక్ష్యం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రోడ్లపై చీకటి కారణంగా ప్రమాదాలు, దొంగతనాల భయం పెరిగిందని జంపన్న తెలిపారు."వెంటనే సెంటర్ లైటింగ్ పునరుద్ధరించాలి. లేకపోతే ప్రజలతో కలిసి రోడ్డెక్కుతాం.. ఉద్యమం తప్పదు" అని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు కళ్ళు మూసుకునే అధికారులను సైతం ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.

# రాష్ట్ర స్థాయి విద్యారత్న అవార్డును అందుకున్న బిఎన్ఆర్

**- వెల్లువెత్తిన ప్రశంసల పర్వం**

సారపాక, ప్రభాతవార్త :



హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులకు ఆదివారం హైదరాబాద్లో సంస్థ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ, హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ ఇంచార్జి బీరెల్లి చంద్ర శేఖర్ గుప్తా, స్వర్ణగిరి దేవాలయ ఫౌండర్ మన్నెపల్లి రామారావులచేతులమీదుగా విద్యారత్న అవార్డును బూర్గంపహాడ్ మండలం సారపాకలో గల బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష కృషి చేసి వేలాది మంది విద్యార్థుల ఉన్నతికి మార్గ దర్శి అయిన వ్యక్తికి ఈ అవార్డు వరించడం హర్షణీయమని కొనియాడారు. గతంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గురుబ్రహ్మ అవార్డు ను, బంగారు నంది అవార్డును, అంతర్జాతీయ స్థాయిలో "గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని" అందుకున్నారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని బ్రిలియంట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలలకే ప్రాధాన్యత

**- ఘణనీయంగా పెరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు**

**- ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు**

గోవిందరావుపేట ప్రభాతవార్త:



చల్వాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకే విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారని, విద్యాస్థాయిని ప్రతిబింబించేలా ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో కొత్త గా చేరిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ప్రధానోపాధ్యాయులు హట్కార్ సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్ తీసుకున్నారని, ఈ పాఠశాలలో మొత్తం విద్యార్థిని, విద్యార్థుల సంఖ్య (140) చేరిందని, ప్రాథమిక పాఠశాల చల్వాయి కృతిమ మేధాసాంకేతిక విద్య(ఏ. వన్.)అందించడం జరుగుతుంది .ప్రస్తుతం ములుగు జిల్లాలో ఐదు పాఠశాలలు మాత్రమే అందుబాటులో ఉందని, ఈ సంవత్సరం మన పాఠశాలలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభం చేయబడింది . నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ప్రత్యేక శ్రద్ధతో బోధన ప్రాథమిక పాఠశాలలో జరుగుచున్నది నాణ్యత మైన బోధన వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో కృత్యాధార బోధన జరుగుతున్నది. దిశా ఎడ్యుకేషన్ సొసైటీ చెన్నై వారి సహకారంతో ప్రత్యేక ఇంగ్లీష్ లెర్న్ టు రీడ్ ప్రోగ్రాం జరుగుచున్నది .మా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల మాపై నమ్మకాలతో విద్యార్థులు ఇంకా నూతన అడ్మిషన్ జరుగుతున్నది జరుగుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కార్ సమ్మయ్య అన్నారు. .రెండ్ల ప్రవల్లిక ఎం. పి. పి. ఎస్. వెంగళరావుపేట వెంకటాపురం మండలం. ఎస్. జి.టి. టీచరుగా పనిచేస్తున్నారు . వారి భర్త పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్నారు . ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు వారి పిల్లల్ని చల్వాయి ప్రాథమిక పాఠశాల చేర్పించారని, ప్రభుత్వ పాఠశాలలో చదివించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం వాసుదేవరెడ్డి , మాధవి లత, సంజీవరాణి , వీరబోయిన పావని ,కే .సరిత పాల్గొన్నారు .

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

**- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన గుర్తింపు సంఘం నేతలు**

**- విలేఖరుల సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**



**కొత్తగూడెం, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని గుర్తింపు సంఘం ఎఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కొరిమి రాజకుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం శేషగిరిభవన్‌లో ఆదివారం ఉదయం కార్మికుల సమస్యలపై వారు ప్రెస్ మీట్ నిర్వహించారు, అనంతరం కార్మిక సమస్యల పై మీడియాతో మాట్లాడుతూ... సింగరేణి భవిష్యత్ కోసం సంస్థ అధికారులు దృష్టి పెట్టి 1/70 యాక్ట్‌లో ఉన్న కోయగూడెం ఓసి ,గోదావరిఖని లోని తాడిచర్ల 2, భూపాలపల్లి లోని వెంకటాపూర్ ఓసీ, సత్తుపల్లి ఓసీ 3 లలో బొగ్గును ప్రైవేటు వారికి ఇవ్వకుండా సింగరేణి నే తీయాలి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు సీతారామయ్య డిమాండ్ చేశారు. యాజమాన్యం ఈ విషయం మీద వెంటనే నిర్ణయం తీసుకోవాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సింగరేణిలో జరుగుతున్న కుంభకోణల మీద విజిలెన్స్ అధికారులు దృష్టిపెట్టకపోవడం పట్ల గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు తీవ్రంగా మండిపడ్డారు ప్రభుత్వ జోక్యం వల్ల ఎక్సోసివ్ టెండర్‌లలో సుమారు సింగరేణి సంస్థ కు రూ. 450 కోట్ల నష్టం జరిగిందనీ అదే విధంగా ఫారెస్ట్రీ డిపార్ట్మెంట్ లో అనేక కుంభకోణలకు పాల్పడుతున్న అవినీతి అధికారుల మీద వెంటనే చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్న యాజమాన్యం సాధారణ ఉద్యోగులు చేసే చిన్న చిన్న పొరపాట్ల మీద వెంటనే చర్యలు తీసుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు ఒక న్యాయం కార్మికులకు ఒక న్యాయం ఉండరాదని స్పష్టం చేశారు. సంస్థ సి ఎండి, డైరెక్టర్ల స్ట్రక్చర్ సమావేశంలో ఒప్పుకున్న పలు కార్మిక సమస్యలపై వెంటనే సర్క్యులర్‌లు యాజమాన్యం విడుదల చెయ్యాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా మైనింగ్, ట్రేడ్స్ మెన్ ఉద్యోగులు మెడికల్ అన్ఫిట్ అయితే వారికి సర్ఫేస్ లో సుటబుల్ జాబ్ ఇవ్వాలని, ఈపి ఆపరేటర్లకు డి నుండి సీ, సీ నుండి బీ గ్రేడ్ ఉద్యోగులకు వెకెన్సీస్‌తో సంబంధం లేకుండా ప్రమోషన్ లు ఇవ్వలని అదేవిధంగా మారుపేర్ల విషయం పై అడ్వకేట్ జనరల్ దగ్గర ఉన్నందున యాజమాన్యం మారు పేర్ల సమస్యని వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా ప్రభుత్వం తో పాటు అడ్వకేట్ జనరల్ ను సంప్రదించి సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం జరిగేవిధంగా చూడాలనీ డిమాండ్ చేశారు. మొన్న జరిగిన మెడికల్ బోర్డు లో 55 మంది బోర్డుకు హాజరవ్వగా ఐదుగురు మాత్రమే అన్ఫిట్ చేశారు అని మిగిలిన 50 మందికి మళ్ళీ మెడికల్ బోర్డు పెట్టాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ట్రాన్స్కో జెన్కో లు సింగరేణి బొగ్గును కొని ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా పోవడం వల్ల సుమారు 36వేల కోట్లు మొండి బకాయిలుగా మారాయని ప్రభుత్వం వెంటనే చెల్లించకపోతే లేని ఎఐటియుసి కార్మిక గుర్తింపు సంఘం గా ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ మాట్లాడుతూ... కార్మికులకు వెంటనే 200 గజాల స్థలం ఇచ్చి గృహా నిర్మాణానికి కోల్ ఇండియా తరహా లో ఏవిధంగా అయితే వడ్డీ లేని రుణం 30లక్షలు మంజూరు చేస్తుందో అదే విధంగా సింగరేణి కార్మికుడికి కూడా రుణం కల్పించి సొంత ఇంటికల నెరవేర్చాలి అని డిమాండ్ చేశారు. గడిచిన ఫైనాన్షియల్ సంవత్సరం లో అసలు లాభాలు ఎంత వచ్చాయో స్పష్టంగా తెలిపి వాస్తవ లాభాలపై 35శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. క్లరికల్ ఖాళీలు అర్హులైన అంతర్గత అభ్యర్థులతో వెంటనే భర్తీ చెయ్యాలి అని కోరారు, ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, కతర్ల రాములు, సందెబోయిన శ్రీనివాస్, హుమాయూన్, మీడియా ఇంచార్జి కమల్,రాము,సాంబమూర్తి, మధుకృష్ణ, మర్రిగోపి, మండల రాజేశ్వరరావు,కోటి, ఏం ఆర్ కె ప్రసాద్, గోపి,తిరుపతి, రాంశంకర్,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఘనంగా డాక్టర్ నయీమ్ ఖురేషి పుట్టినరోజు వేడుకలు

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**



రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురేషి పుట్టినరోజు వేడుకలు ఆదివారం కొత్తగూడెం ఓల్డ్ డిపో వద్ద ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రముఖులు,కార్యకర్తలు, అభిమానులు, మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ఎంతో మంది పేదలకు విద్యా, వైద్యం, పెళ్లిల్లో ఆర్థిక సహాయం అందజేస్తున్నారని, అనేక మందికి ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నారని వివరించారు. అనేక మందికి పెన్షన్లు ఇస్తూ,అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఎంతోకాలంగా కాంగ్రెస్ నమ్ముకుని నయీమ్ ఖురేషికి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని అన్నారు. కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్,ప్రముఖ వ్యాపారవేత్త కాశీ విశ్వేశ్వరరావు, ఉర్దూఘర్ కార్యదర్శి మొహమ్మద్ షరీఫ్, రంజాన్ ఖాన్, ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎం. ఏ. రజాక్, పాషాభాయ్, అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి,సీనియర్ జర్నలిస్టు వహాబ్,ఏటియుసి నాయకులు బాబు జానీ ఖాన్,బీఆర్ఎస్ నాయకులు షమీవుద్దీన్, మొహమ్మద్ యాకుబ్ ఖాద్రి, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ సిరాజ్, నిసార్, జమాల్ ,హమీద్,అంకుష్ ఖాద్రి ఫరీద్, ఇబ్రహీం,అష్రఫ్, మొహమ్మద్ ఇక్బాల్,జునేద్ ఆలం ఖురేషి,జుబేద్ ఆలం ఖురేషి,రహీమ్ ఖురేషి (లడ్డూ),జైన్ కఖురేషి రామవరం మదీనా మజీద్ అధ్యక్షులు ఉస్మాన్,కార్యదర్శి అంకుష్, సయ్యద్ మోయిన్,తదితరులు పాల్గొన్నారు.

# పేద వర్గాలకు ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**- మారుమూల పల్లెలకు కార్పోరేట్ వైద్యాన్ని చేరువచేయాలి**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- కేసీవోఏ క్లబ్‌లో కేర్ ఆస్పత్రుల వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**

ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు, పేదవర్గాలకు వైద్యాన్ని అందించేందుకు ముందుకురావడం అభినందనీయమని, ఆర్థిక స్తోమత లేని ప్రతి ఒక్కరు వివిధ సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం వారు పట్టణంలోని కెసిఓఏ క్లబ్బులో ఆదివారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సరైన వైద్యం అందక, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించే స్తోమత లేక అనారోగ్యంతో తమ జీవితాలను గడుపుతున్నారని, కొందరు ప్రాణాలు వదులుతున్నారని, ఈ పరిస్థితిలో కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులు మానవీయకోణంలో పేదలకు వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. వైద్యాన్ని వ్యాపారకోణంలో మలుచుకునే విధానానికి స్వస్తిపలకాలని సూచించారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఆ దిశగా అడుగులువేయడం అభినందనీయమని, ఈసిజి, టూడీ ఏకో, జీఆర్బీఎస్, లిపిడ్ ప్రొఫైల్ తదితర విలువైన సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకురావడాన్ని స్వాగతిస్తున్నామని, భవిషత్తులో మరిన్ని సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, శిభిరం కోఆర్డినేటర్ డాక్టర్ వి సూర్యప్రకాశరావు, స్థానిక వైద్యులు నాగరాజు, బిఎస్ఎన్ఎల్ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల భక్తి, విశ్వాసాన్ని ప్రతిబింబించే పండుగ బోనాలు

**- శ్రావణమాస బోనాల పండుగ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**- కొత్తగూడెంలో ఘనంగా శ్రావణమాస బోనాల జాతర**



**కొత్తగూడెం, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**

మహిళల పట్ల భక్తిని, విశ్వాసాన్ని, నమ్మకాన్ని ప్రతిబింబించే పండుగ శ్రావణ మాస బోనాల పండుగ అని, మహిళల ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు అనాదిగా జరుపుకుంటున్న బోనాల పండుగని నేటితరం సైతం రెట్టింపు ఉత్సహంతో ప్రతీఏటా జరుపుకోవడం అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా ఆదివారం పోచమ్మతల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని లేపాక్షి సెంటర్ నుంచి లక్ష్మీదేవిపల్లి పోచమ్మ తల్లి దేవాలయం వరకు బోనాలతో మహిళలు భారి ర్యాలీ నిర్వహించారు. జాతరను ప్రారంభించిన అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ మహిళలు ఈ ఉత్సవంలో చూపించే భక్తి, శ్రద్ధ మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేస్తుందని, మహిళలు భక్తి శ్రద్దలతో జరుపుకునే ఈ పండుగలు తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. సమాజంలో స్త్రీల భద్రత, గౌరవం, సమానత్వం కోసం మనమందరం కలిసికట్టుగా కృషిచేయాలని, ఈ బోనాల పండుగ ప్రతి ఇంటికి సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పల్లా రాజనర్సు, రాచర్ల శ్యామ్, అభిరాం, కళ్యాణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ధన్బాద్ గ్రామ పోచమ్మతల్లికి శ్రావణ మాస బోనాలు సమర్పించిన మహిళలు

**రుద్రంపూర్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో గ్రామ పొలిమేరలో స్వయంభుగా కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పోచమ్మతల్లికి ధన్బాద్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో డోలు, డప్పుల వాయిద్యాలతో మేళ తాళాలతో, ఎంతో ఘనంగా వివిధ రకాల ప్రసాదాలతో అమ్మవారికి వాయినాలు ఇచ్చి ప్రతి ఇంటిని అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండేలా మమ్ములను దీవించమని కోరారు. మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికీ మేకను బలిగా సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ధన్బాద్ గ్రామ పెద్దలు కీర్తి రవీందర్,నాగేష్, సరయ్య,సీతారాములు, రచ్చ రవి, బంటి, సరేల సాయి, కడలి శ్రీనివాస్, నరేష్, శ్రీరాములు, రాము, నగేష్, జార్జి, ఈశ్వర్, నాగ,సౌజన్య, నాగలక్ష్మి,పద్మ, శివ శృతి నాయక్, తులసి, శ్రీదేవి నాయక్, కీర్తి రాజ్యలక్ష్మి, అశ్విని, సుజాత, శ్రీదేవి, భవ్య, తులసమ్మ, తార, తరుణి, మోనశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన విద్యార్థులకు ఉచితంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ

**- ఈనెల 13 వ తేదీ వరకు గడువు**

పాల్వంచ టౌన్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:




విద్యలో వెనుకబడిన ఆదివాసీ గిరిజన విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గిరిజన విద్యార్థులకు డిగ్రీలో ఉచితంగా విద్యను అందించాలని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నిర్ణయించినట్లు పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. ఈ కోర్సుకు సంబంధించిన వివరాలను వారు విలేకరులకు అందజేశారు. డిగ్రీ కోర్సుకు రూ.3200 లు ఫీజు ఉంటుందని, గిరిజన విద్యార్థులకు భారం కాకూడదని కేవలం రూ 500లు నామమాత్రపు ఫీజు తోనే అడ్మిషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు వారు చెప్పారు. డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశానికి కావలసినటువంటి అర్హతలు.. రెగ్యులర్ ఇంటర్మీడియట్ మరియు ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులు ,పాలిటెక్నిక్, ఐ.టి.ఐ మరియు రెండు సంవత్సరాల డిప్లమా కోర్సులు పాసైన విద్యార్థులు ఈ డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి అర్హులనీ అన్నారు. ఈనెల 13వ తేదీ కల్లా ఆన్లైన్లో దరఖాస్తు తీసుకోవాలని, ఫీజులు ఆన్లైన్ ద్వారా చెల్లించవలెనని ఇతర వివరాలకు 7382929727 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.




# బోనం ఎత్తిన పాండు రంగా పురం జనం..

**- హాజరైన రమేష్ రాథోడ్..**

పాల్వంచ టౌన్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:

పాల్వంచ మండల పరిధి పాండురంగాపురంలో ముత్యాలమ్మ తల్లీ బోనం ఎత్తినారు, ఈ సందర్భంగా పోతురాజు, గ్రామ దేవతల డిజే పాటలతో నృత్యం చేస్తూ ర్యాలీగ వెళ్లి గ్రామంలో మహిళలు బోనం మొక్కులు చెల్లించినారు,, ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమం గ్రామ సఖ్యత, అందరూ బాగుండాలి అనే ఆలోచనలు, పల్లె పచ్చగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ గుగులోత్ బాలు, భూక్యా హుస్సేన్ నాయక్, ఇస్లావత్ దేవి, బానోతు లక్ష్మి, జగదీష్ కుమార్, ఇస్లావత్ బాలు,ఇస్లావత్ లాలు, సోడి, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, బానోతు కుమార్, బానోత్ లక్ష్మణ్, అంగోత్ హుస్సేన్, గుగులోత్ కిషోర్, బానోత్ చందర్ తదితరులు బానోత్ కుమార్ భావ సింగ్ భూక్యా మంగ్యా నాయక్ హరి బానోతు జబ్బులాల్ తదితరులు పాల్గొన్నారు





# ఆస్పత్రిలో కొత్త ఆలోచన...

**- పుట్టిన ఆడపిల్ల పేరు మీద బ్యాంకులో రూ.10 వేలు డిపాజిట్**

**- ప్రతీ నెల నవజాత శిశువుల పేరుమీద లక్కీడ్రా**

**- అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న విజయలక్ష్మి నర్సింగ్‌హోం**

పాల్వంచ టౌన్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:



“నవమాసాలు మోసి... పురిటి నొప్పులు భరించి.. ఒ తల్లి మరో ప్రాణానికి జీవం పోస్తుంది... అయితే బిడ్డ పుట్టి భూమిమీద పడగానే... వెంటనే బంధువులు, అక్కడున్న వారు.. ఆడ పిల్ల పుట్టిందా...!! అంటూ కొంతమంది నిరాశ చెందుతారు.. మరికొంత మంది మహాలక్ష్మి పుట్టిందని సంబురాలు జరుపుకుంటారు... ప్రస్తుత తరుణంలో ఆడపిల్ల అనగానే తమపై మరింత భారం పడిందని భావించే వారే ఎక్కువగా ఉన్నారు... అదే విధంగా కడుపులో పిండంగా ఉన్నప్పుడే ఎక్కడో ఒక చోట ఏదో ఒక విధంగా లింగనిర్ధారణ చేయించుకొని ఆడ పిండం అయితే కడుపులోనే నాశనం చేసే తల్లిదండ్రులు కూడా లేకపోలేదు... అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బేటి బచావో...బేటి పడావో... అనే నినాదానికి అసలైన అర్థాన్ని ఒ ఆస్పత్రి నిర్వాహకులు ఇస్తున్నారు... పేషెంట్లను చూసి వారికి కావాల్సిన వైద్యాన్ని అందించి డబ్బులు దండుకోవాలని చూసే ఈ రోజుల్లో మహిళ గర్భం దాల్చిన నాటి నుంచి ప్రతీ నెలా తమ వద్దే పరీక్షలు చేయించుకొని కాన్పు కూడా తమ ఆస్పత్రిలో చేయించుకునే వారు ఆడపిల్లకు జన్మనిస్తే వారిని ప్రోత్సహించేందుకు ఓ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు... ఇప్పుడు అందరితో శబాష్ అనిపించుకుంటున్నారు... ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

పాల్వంచ పట్టణంలోని దమ్మపేట రోడ్డులో ఉన్న విజయలక్ష్మి నర్సింగ్ హోమ్ డాక్టర్స్ డి.శంకర్రావు, డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ ఆసుపత్రి లో ప్రతి నెలలో ఎంతమంది ఆడపిల్లలు పుట్టినా వారి పేర్లు రాసి డ్రా తీసి డ్రా తీస్తారు. ఇలా డ్రా తీయగా వచ్చిన పేరు గల చిన్నారి పేరు మీద రూ.10 వేలు బ్యాంకులో డిపాజిట్ చేసి పత్రాలను అందిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆదివారం వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ చేతులమీదుగా డ్రా తీయించారు. ఈ డ్రా లో అర్చన అనే పాప పేరు మీద వచ్చింది. ఆ పాపకి వెంటనే రూ.10 వేలు రూపాయల డబ్బుతో డిపాజిట్ చేసి ఆ డిపాజిట్ తాలూకు సర్టిఫికెట్టు చిన్నారి తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు రేగళ్ల శ్రీనివాస్, బుడగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాలు

పాల్వంచ టౌన్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణ పరిధిలోని గాంధీనగర్ 5వ వార్డులో 1951 సంవత్సరంలో పెద్దపాల చెట్టు కింద వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మతల్లి ఆలయంలో నెల రోజుల పాటు జరిగే శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా 3వ ఆదివారం ఉదయం మొదట గణపతి పూజతో ప్రారంభమైంది. 3వ ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి క్తులు అమ్మవారి ఆలయానికి బోనాలను సమర్పించి వారి మొక్కుబడులను చెల్లించడానికి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గడ్డం భాస్కర్దాస్, ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు, బంక రాము, కుమారి, పగడాల శ్రీనివాసరావు దంపతులు, జయ, వెంకన్న, ఎం.శ్రీనివాస్, దంపతులు, బి.మనోహర్, అనపర్తి నాగేశ్వరరావు, ధనలక్ష్మి, బుడ్డిపాటి రాములు, బొంకూరి రామస్వామి పాల్గొన్నారు.




# గిరిజన విద్యార్థులకు ఉచితంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ

**- ఈనెల 13 వ తేదీ వరకు గడువు**

పాల్వంచ టౌన్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:




విద్యలో వెనుకబడిన ఆదివాసీ గిరిజన విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గిరిజన విద్యార్థులకు డిగ్రీలో ఉచితంగా విద్యను అందించాలని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నిర్ణయించినట్లు పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. ఈ కోర్సుకు సంబంధించిన వివరాలను వారు విలేకరులకు అందజేశారు. డిగ్రీ కోర్సుకు రూ.3200 లు ఫీజు ఉంటుందని, గిరిజన విద్యార్థులకు భారం కాకూడదని కేవలం రూ 500లు నామమాత్రపు ఫీజు తోనే అడ్మిషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు వారు చెప్పారు. డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశానికి కావలసినటువంటి అర్హతలు.. రెగ్యులర్ ఇంటర్మీడియట్ మరియు ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులు ,పాలిటెక్నిక్, ఐ.టి.ఐ మరియు రెండు సంవత్సరాల డిప్లమా కోర్సులు పాసైన విద్యార్థులు ఈ డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి అర్హులనీ అన్నారు. ఈనెల 13వ తేదీ కల్లా ఆన్లైన్లో దరఖాస్తు తీసుకోవాలని, ఫీజులు ఆన్లైన్ ద్వారా చెల్లించవలెనని ఇతర వివరాలకు 7382929727నెంబర్కు సంప్రదించాలని సూచించారు.

# స్పెషలిస్ట్ క్యాంపులో రోగులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి ... ఏఐటీయూసీ

రుద్రంపూర్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ లు లేనందున వారిని నియమించే వరకు కార్మికుల, రోగుల అవసరాలు తీర్చడానికి విసిటింగ్ స్పెషలిస్ట్ డాక్టర్లను రప్పించమని ఏఐటీయూసీ కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన యాజమాన్యం అన్ని ఏరియాలకు స్పెషలిస్ట్ డాక్టర్ లు రావడానికి ఏర్పాటు చేశారు. ఈ రోజు కొత్తగూడెం లోని ప్రధాన ఆసుపత్రికి కార్డియాలజీ, న్యూరాలజీ, మెడికల్ గ్యాస్ట్రో మరియు యురాలజీ విభాగాలకు చెందిన డాక్టర్ లు ఉదయానికే రావాల్సి ఉండగా మధ్యాహ్నం 12 గంటల వరకు రాకపోవడంతో ఉదయాన్నే 8 గంటలకు పేర్లు ముందుగా నమోదు చేసుకొని వచ్చిన ఎల్లందు, మణుగూరు ఇతర ప్రాంతాల రోగులు షుమారు 200 మంది తిండి తిప్పలు లేక వారు, వారి వెంట వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న సింగరేణి యాజమాన్యం రాబోయే ఈ క్యాంపుల్లో రోగులు ఎక్కువ సంఖ్యలో ఉంటారు మరియు పరీక్షలకు ఎక్కువ సమయం పడుతుంది కావున రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలి, అల్పాహారం, భోజనం తదితర వాటిని సమకూర్చాలి అదే విదంగా బయటినుండి వచ్చే డాక్టర్ లు ఉదయం 8 గంటలకే వచ్చే విదంగా చూడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఒక ప్రకటన ద్వారా యజమాన్యన్ని కోరింది.

# ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం



బోనకల్, ప్రభాతవార్త :

ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా మండలం పరిధిలోని రావినూతల గ్రామంలో తెలంగాణ గిరిజన సంఘం బోనకల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో సాధు తండాలో గిరిజన సంఘం జెండాని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుగులోత్ పంతు నాయక్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గిరిజన సంఘం గ్రామ కార్యదర్శి బానోతు నాగేశ్వర అధ్యక్షతన జరిగిన సభలో గిరిజన సంఘం జిల్లా నాయకులు గుగులోతు నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఎస్టీలకు సంబంధించిన బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే విడుదల చేయాలని ఐటీడీఏ ద్వారా గిరిజనులకి సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు ధరావత్ కృష్ణ ,గుగులో సైదులు, ధరావత్ బుజ్జి రాములు, మహిళా శాఖ కార్యదర్శి ధరావత్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

**- బి.యస్.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల శివరాజ్**



ఖమ్మం ఆగస్టు 10, ప్రభాతవార్త:

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఎస్ పి శ్రేణులు సిద్ధం కావాలని బి.యస్.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల శివరాజ్ పిలుపునిచ్చారు.బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఖమ్మం లో జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల శివరాజ్, జిల్లా ఇంచార్జ్ మేకతోటి పుల్లయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన మహా పురుషులైన మహాత్మ జ్యోతిరావు పూలే, చత్రపతి సాహు జి మహారాజ్, నారాయణ గురు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మాన్యశ్రీ కాన్షీరామ్ గార్ల సిద్ధాంతాలను జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామానా బోధించి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా లో 85 శాతం ఉన్నటువంటి బహుజనులు అందరూ ఏకమై ఖమ్మం జిల్లాను ఆధిపత్య వర్గాల నుండి విముక్తి కల్పించాలని అన్నారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం ద్వారా భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉన్నది, భారత రాజ్యాంగం రక్షించబడాలి అంటే బహుజనుల ఆశాజ్యోతి, భారతదేశపు ఉక్కు మహిళ కుమారి మాయావతి గారి నాయకత్వాన పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గా అడ్వకేట్ వేల్పుల రామయ్య ను నియమించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ మేకతోటి పుల్లయ్య,జిల్లా కార్యదర్శులు దారెల్లి రమేష్,కె.నాగరాజు,నాయకులు ఎన్నబోయిన రమేష్ యాదవ్,ఆధురి కోటయ్య, నల్లగట్టు శంకర్, మంద. అర్జున్ రావు,శీలం రామకృష్ణ యాదవ్,తంబర్ల నరసింహారావు,బానోత్ రాంబాబు నాయక్,బొగ లలిత,బంక వీరభద్రం, హతీరం నాయక్.. తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్‌జే ఆధ్వర్యంలో సాబీర్‌పాషాకు సన్మానం



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:

స్థానిక గాజుల రాజంబస్తీ 25వవార్డ్ లోని కమ్యూనిటీహాల్‌లో అహలే సున్నతుల్ జమాత్ (ఏఎస్‌జే) కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా 3వ సారి ఎన్నికైన సాబీర్ పాషాను, పట్టణసమితి 3టౌన్ ఏరియా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన యూసుఫ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌జే ప్రెసిడెంట్ కరీం, వైస్ చైర్మన్ గౌస్ మోహియుద్దీన్, ఏఎస్‌జే టౌన్ ప్రెసిడెంట్ షమ్మీ, యాఖుబ్ ఖాద్రి, పెద్దలు అలీమోద్దీన్, మోలానా, షఫీ,ఉస్మాన్, అబ్దుల్ రెహ్మాన్, నదీమ్, మసూద్, అన్వార్ ఖాన్, వహీద్ పాషా, తాజుద్దీన్, కమిటీ సభ్యులు బస్తీ పెద్దలు పాల్గొని శుభాకాంక్షలు తెలియ చేసినారు.

# కార్మిక వాడల్లో ఘనంగా బోనాల సంబురాలు



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:

శ్రావణమాసం మూడో ఆదివారం సందర్భంగా సింగరేణి కార్మిక వాడల్లో బోనాల సంబురాలు ఘనంగా జరిగాయి. కొత్తగూడెం కార్పోరేట్‌తో పాటు రుద్రంపూర్, ధన్‌బాద్, రామవరం తదితర ప్రాంతాల్లో పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలను సమర్పించారు. డప్పువాయిద్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. బందుమిత్రులను ఆహ్వానించుకోవడం కార్మిక వాడలు సందడిగా మారాయి.

# రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**- ఈ నెల 13న బ్లాక్ డే నిర్వహణ**




కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:

నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ రైతాంగ, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 13న ప్రతి మండల కేంద్రంలో పాటు జిల్లా కేంద్రంలో బ్లాక్ డే నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకుల పిలుపునిచ్చాయి. ఈ మేరకు ఆదివారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైటర్ బస్తి ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల విశ్వనాథం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు, కార్మిక సంఘం తరఫున ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి వై. గోపాలరావులు మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాలు విధిస్తామనీ, రష్యాతో వ్యాపార ఒప్పందానికి శిక్షాత్మక పన్నులు వేస్తామని చేసిన హెచ్చరికలను వారు తీవ్రంగా ఖండించారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఒక పక్క సలాం కొడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ మరో పక్క భారత దేశంలో అమిత్‌షా ఆదాని కార్పొరేట్ శక్తులు నూతన చట్టాలను తీసుకువచ్చి కార్మిక వ్యవసాయ రంగాలను ప్రైవేటుపరం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తన కార్పొరేట్ అనుకూల ఎజెండా గా తెచ్చిన నాలుగు కార్మిక కోడులను రద్దు చేయాలని, రుణమాఫీలను నిరాకరిస్తూ, కార్పొరేట్ లాభాల కోసం ప్రజలు జంగిల్ జమీన్ ఆడవుల పై వినాశకరమైన దాడిని ప్రభుత్వం చర్యలు చేపట్టిందని విమర్శించారు. ఈ నెల 13న నిర్వహించనున్న బ్లాక్ డే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీకేఎస్ జిల్లా నాయకులు గోకినపల్లి ప్రభాకర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, కార్మిక సంఘ నాయకులు ఐఎఫ్టియు గౌని నాగేశ్వరరావు,మారుతి రావు,అలీముద్దీన్,వెంకన్న,వెంకటేశు, ఐ ఎన్ టి యు సి నాయకులు వజీర్ తదితరులు పాల్గొన్నారు.




# రైతు భీమాకి దరఖాస్తు చేసుకోవాలి..

**- మండల వ్యవసాయ అధికారి**



బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలో జూన్ ఐదు. రెండూవేలఇరవై ఐదు లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు, రైతు భీమా నమోదు చేసుకోవడానికి అర్హులు 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు, అంటే 14081966 నుండి 14082007 మధ్య జన్మించినవారు రైతు భీమా నమోదుకు అర్హులు. రైతు భీమా దరఖాస్తుకు చివరి తేదీ 13082025 అర్హులైన రైతులు భీమా దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన పత్రాలు దరఖాస్తు ఫారం పట్టాదారు పాస్బుక్ పట్టాదారు ఆధార్ కార్డ్ నామినీ ఆధార్ కార్డ్ నకలును, దరఖాస్తు ఫారంకు జతచేసి, సంబంధిత గ్రామానికి చెందినవ్యవసాయ విస్తరణ అధికారికి(ఏఈవో) దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# పౌరులకు రాజ్యాంగ విద్య అందించాలి: పల్లా కొండలరావు



బోనకల్, ప్రభాతవార్త :

పౌరులందరికీ తరతమ స్థాయిలో రాజ్యాంగ విద్య అందించాలని సిపిఎం రాజకీయ విద్యా విభాగం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో రాజ్యాంగ అధ్యయనం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో రాజ్యాంగం గురించి విస్తృతంగా ప్రజలకు బోధించాలన్నారు. ప్రజలకు రాజ్యాంగం బోధించడమంటే ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ గావించడమేనన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన పెరిగితే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని తెలిపారు. రాజ్యాంగంపై చర్చ ప్రయత్నపూర్వకంగా జరపాలన్నారు. రాజ్యాంగంపై ఎవరి వాదన ఎవరి, ఏ ప్రయోజనాలకోసమో అర్థం చేసుకోక పోతే మంచిచట్టాలు ప్రమాదంలో పడడం, చెడు చట్టాలు తీసుకురావడం జరుగుతుందన్నారు. రాజ్యాంగ విలువలను, అమలు తీరును, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య సమన్వయాన్ని, అధికారాలను ప్రజలు అవసరం మేరకు అర్థం చేసుకోకపోతే రాజ్యాంగం అమలులో లోటుపాట్లు జరుగుతాయన్నారు. చిన్న చిన్న భాగాలుగా రాజ్యాంగాన్ని చర్చించి ప్రజలను చైతన్య పరచడానికి పార్టీలు, ప్రజాసంఘాలు, సంస్థలు, అభ్యుదయవాదులు కృషి చేయాలన్నారు. జొన్నలగడ్డ సునీత, బంధం శ్రీనివాసరావు, బూర్గుల అప్పాచారి, పి.వి.అప్పారావు, కుక్కల కోటేశ్వరరావు, గుగులోతు నరేష్, చలమల హరికిషన్ రావు, బొప్పాల రమేష్ , కూచిపూడి మురళీ, కంసాని సూర్యప్రకాశరావు, బత్తినేని రాంబాబు,ఏనుపోగు బాబు, దొండపాటి సత్యనారాయణ, బోయినపల్లి వీరబాబు, చేపూరి వెంకటేశ్వర్లు, నోముల పుల్లయ్య, బోయినపల్లి కొండ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్రామ దేవత పూజలు



**బూర్గంపహాడ్ ,ఆగస్టు 11,ప్రభాత వార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లికి శ్రావణమాసం సందర్భంగా ఆదివారం బోనాలు సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెడ్డిపాలెం గ్రామ పెద్ద కాపు బూసిరెడ్డి శంకర్ రెడ్డితో పాటు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి గ్రామస్తులందరూ మేళతాళాలతో బోనాలను మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

**-గొమ్మూరు కాలనీలో**

బూర్గం పహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని గొమ్మూరు కాలనీలో గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లికి శ్రావణమాసం సందర్భంగా ఆదివారం బోనా లు సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులందరూ పాత గొమ్మూరులో కొలువై ఉన్న నా గ ముత్యాలమ్మ తల్లి దగ్గరకు మేళ తాళాలతో ర్యాలీగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు సమర్పించారు మొక్కులు చెల్లించుకున్నారు



గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి గ్రామస్తులందరూ మేళతాళాలతో బోనాల ఎత్తు కొని మొక్కులను అత్యంత భక్తి శ్రద్ధలతో చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.





# ఆంధ్రాలో ఉన్న ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేపట్టండి

**-ఏపీ మంత్రికు తెలంగాణ వాసులు విజ్ఞప్తి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న భద్రాచలం – చర్ల ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు పలువురు తెలంగాణ వాసులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఆదివారం మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. అనంతరం దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్రాన్ని ఆయన దర్శించుకున్నారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మంత్రిని పలువురు తెలంగాణ వాసులు కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. భద్రాచలం నుండి చెర్ల వెళ్లే ప్రధాన రహదారి మరమ్మత్తులకు నోచుకుందని అందులో సుమారు పది కిలోమీటర్ల మేర ఆంధ్ర రాష్ట్రంలో ఉందని, ఆ రహదారి శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని, రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రజలు మృత్యువాత పడుతున్నారని, మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే నిత్యం వేలాదిమంది భక్తులు పర్ణశాల దేవాలయాన్ని సందర్శించడానికి దేశం నలుమూలల నుండి వస్తుంటారని, ఈ ప్రధాన రహదారి గుండా ప్రయాణించి పర్ణశాలకు చేరుకోవలసి ఉందని, ఈ సందర్భంలో రహదారి గుంతల మయంగా ఉండడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు శివ నాగ స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకారపు శ్రీనివాసచారి, వీరమాచనేని కోటేశ్వరరావు, కొలగాని లక్ష్మణాచారి, నంద్యాల బాలకృష్ణ, పోడుతూరి మహేష్, పలువురు నరసాపురం గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## రామయ్య సేవలో ఏపీ రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సు భాష కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :** సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## ఆకట్టుకున్న ఐటిడిఏ పీవో సతీమణి ఆర్ట్




**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఐటిడిఏ పిఓ బీ.రాహుల్ యొక్క అపురూప సృష్టి ట్రైబల్ మ్యూజియం.ఇది భౌతికంగా కానీ ఈ అద్భుతమైన మ్యూజియం భవనాన్ని, ప్రాంగణాన్ని అపురూప చిత్రంగా మలిచారు పిఓ రాహుల్ సతీమణి మనీషా రాహుల్.పిఓ రాహుల్ తరహాలోనే ఏదో ఒక నూతనత్వాన్ని అందించాలనేది వారి సతీమణి తపన. అందుకే తన మనసుకు తోచిన బహుళ ప్రజాదారణ పొందుతున్న ట్రైబల్ మ్యూజియం అంశాన్ని చిత్ర రూపంలో చూపించారు. ట్రైబల్ మ్యూజియంను ఎంచక్కా తన పెయింటింగ్ రూపంలో భద్రపరిచారు. సహజ తత్వాన్ని సిద్ధించే విధంగా ఈ బొమ్మ రూపుదిద్దుకోవటం తన పెయింటింగ్ కళావైభవానికి ప్రత్యేకంగా చెప్పవచ్చునని పలువురు కళాకారులు కొనియాడుతున్నారు.పీవో సతీమణి మనీషా రాహుల్ వృత్తి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. కవితలు, కథలు, శీర్షికలు రాయటం, చదవటం ఆమె హాబీ. పెయింటింగ్ వేయటంలో కూడా ఆమె సిద్ధ హస్తురాలు. పండుగ రోజుల్లో మహిళలతో ఆడిపాడుతూ వారికి సంతోషాన్ని పంచుతుంటారు. చదువుకునే చిన్నారులు అంటే ఆమెకు ఎంతో మమకారం. భద్రాచలంలో ఉన్న చెవిటి, మూగ పాఠశాలలో చదివే చిన్నారులను తరచూ కలుస్తూ వారి పాఠశాలకు వెళ్లి చిన్నారులతో కాలక్షేపం చేస్తూ వారికి తినుబండారాలు, భోజన సౌకర్యం కల్పిస్తూ...వారిని ఎంతో ప్రేమగా చూసుకుంటూ ఉంటారు. ఇలా పలువురు మన్ననలు పొందుతుంటారు.






## రామయ్య సన్నిధిలో జరిగే నిత్యాన్నదానానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌కు చెందిన కొండపల్లి భాస్కరమ్మ, సాయిజీరావు దంపతులు రూ.3లక్షల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాస్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను కలిసిన టీఎన్‌టీయూసీ బృందం



**సారపాక, ప్రభాతవార్త :** ఆదివారం భద్రాచలం పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను ఐటీసీ గెస్ట్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఐటీసీ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్, కార్యవర్గ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా మంత్రిని శాలువాతో సత్కరించి భద్రాచలం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఐటీసీలో వరుసగా రెండవసారి గెలుపొందిన టీఎన్‌టీయూసీకు మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో బూర్గంపాడు తెలుగుదేశం అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, టీఎన్‌టీయూసీ నాయకులు గల్లా నాగభూషయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎటపాక నియోజకవర్గ నాయకులు పాటి చలపతిరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, ఐటీసీ టీఎన్‌టీయూసీ కార్యవర్గ సభ్యులు చిలంకూరి సంజీవరావు, పిడుగు కొండలరావు, కుందేటి శ్రీనివాస్, మిన్న కంటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## ఆలోచింపజేసిన అమ్మ చెక్కిన బొమ్మ నాటిక

ఖమ్మం కల్చరల్ ఆగస్టు 10 ప్రభాతవార్త:





నెలనెలా వెన్నెల ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా ఉభయ రాష్ట్రాల నాటికల పోటీల ఆదివారం ముగింపు సందర్భంగా భక్త రామదాసు దాస్ కళా క్షేత్రంలో ప్రదర్శించిన గోవాడ క్రియేషన్ సమర్పించు అమ్మ చెక్కిన బొమ్మ నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. కొడుకుగా ఎంతో ఎత్తుకు ఎదగవలసిన శశి తన శరీరం మార్పులతో తండ్రి ఇంటి నుండి వెళ్లిపోవడం తల్లి తన కూతురి బాధ్యత తీసుకోవడం ఎన్నో ఇబ్బందులు పడటం సన్నివేశాలు ప్రేక్షకులను కంట తడి పెట్టించాయి. ట్రాన్స్ జెండర్ గా మారిన తన కూతురు బాగా చదువుకోవాలని ప్రోత్సహించడం ఆమె కలెక్టర్ గా సన్మానాన్ని అందుకోవడం వంటి దృశ్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి సమాజంలో ట్రాన్స్ జెండర్ ల మీద ఉన్న అపోహలను తొలగించాలని వారిని ఆదరించాలని సందేశం ఇచ్చారు ఈనాటిక రచయిత జ్యోతి రాజ్ బి శెట్టి దర్శకత్వం డాక్టర్ గోవాడ వెంకట్ వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు నెల నెల వెన్నెల ఎనిమిదవ వార్షికోత్సవ సంబరాల చివరి రోజు కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఈనాటి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రముఖ వైద్యురాలు సూపరింటెండెంట్ గాంధీ హాస్పిటల్ హైదరాబాద్ డాక్టర్ సిహెచ్ ఎన్ రాజకుమారి గారు జ్యోతి వెలిగించి ప్రారంభించారు ఈ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో అమరజీవి అన్న బత్తుల రవీంద్రనాథ్ భార్య కోమలవల్లి అన్నాబత్తుల పుష్పరాణి డాక్టర్ వేల్పుల విజేత అన్నా బత్తుల సుబ్రమణ్య కుమార్ డాక్టర్ నాగబత్తిని రవి మోటమర్రి జగన్మోహన్రావు కే దేవేంద్ర నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్ యాంకర్ రవీందర్ తదితరలు పాల్గొన్నారు. అనంతరం నంది అవార్డు గ్రహీత దేవేంద్రకు నెల వెన్నెల అవార్డును ప్రధానం చేశారు.

# సీతాయి గూడెంలో ఛీ.. ఛీ..

- గుడి లాంటి బడులను మద్యం తాగేందుకు అడ్డాగా మార్చుకుంటున్న మందుబాబులు
- విద్యార్థుల సమక్షంలో మద్యం తాగుతూ అడ్డంగా దొరికిపోయిన వైనం
- తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించకపోతే అంతే సంగతి
- ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణమంటూ మండలంలో ఆరోపణలు







చండ్రుగొండ ప్రభాతవార్త :

మండలంలోని ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో మందు బాబులకు ప్రభుత్వ పాఠశాలలు అడ్డాగా మారాయి అని ఆరోపణలు వస్తున్నాయి మండలంలో ఏ గ్రామంలో నైనా ప్రభుత్వ పాఠశాలల్లో మందుబాబులు అడ్డాగా మార్చుకొని మద్యం సేవించి పాఠశాలలలోనే మద్యం బాటిల్స్ డిస్పోస్ గ్లాస్సెస్ లాంటివి అన్ని అక్కడే వదిలేసి వెళుతున్న ఘటనలు మండలంలో కోకోల్లగా ఉన్నాయి గత ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం వేలకోట్లు ఖర్చు చేసి పాఠశాలలకు మన ఊరు మనబడి అనే దానిలో భాగంగా పాఠశాలలకు మరమ్మతులు తో పాటు ప్రహరీ గోడలు మరియు గేట్లను ఏర్పాటు చేసింది ఆ గేట్లకు తాళాలు వెయ్యకుండా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంతో వదిలేయడంతో మందుబాబులు ఒకప్పుడు రాత్రి వేళలో మద్యం సేవించేవారు రాను రాను రాత్రి కాస్త పట్టపగలే పాఠశాలలో యదేచ్ఛగా మద్యం తాగే స్థాయికి ఎదిగారు... అది మళ్లీ విద్యార్థుల సమక్షంలో మద్యం తాగుతూ ఆదివారం ప్రభాత వార్తకి అడ్డంగా దొరికిపోయారు...

**వివరాలు..** చండ్రుగొండ మండలం, సీతాయి గూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల రోడ్డు వెంటే ఉంది నిత్యం ఆ రోడ్డు వెంట మనుషులతో పాటు వందల వాహనాలు తిరుగుచుంటాయి అలాంటి పాఠశాలను మందుబాబులు అడ్డగా మార్చుకొని ఆదివారం పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బల్లాలపై కూర్చొని అదే పాఠశాలలో చదువుతున్న కొందరు విద్యార్థులతో కలిసి తాగుతూ అటుగా వెళ్లిన ప్రభాత ప్రతినిధికి దర్శనం ఇచ్చారు ప్రభాత ప్రతినిధిని చూసిన కొందరు అక్కడి నుండి పరార్ కాగా ఓ మందు బాబు మాత్రం పాఠశాలలో మద్యం తాగితే తప్పేంటి.... ఆదివారం బడి లేకపోవడం తో తాగుతున్నాము అంటూ బుకాయిస్తున్నాడు రోజు ఇదే పాఠశాల ఆవరణంలో తాగుచున్నాము కాకపోతే బడి లేకపోవడంతో ఈరోజు ఇక్కడ తాగుతున్నాము అంటూ ఏమి చేస్తావు చేసుకో. ఏమి రాసుకుంటాఒ .... రాసుకో.... అంటూ అక్కడ నుండి జారుకున్నాడు. ఇకపోతే ఇతగాడే తాగేడా.... లేక విద్యార్థులతో కూడా తాగించాడా అనే అనుమానం వ్యక్తం అవుతుంది..... అదే గ్రామంలో ఆరా తీయగా... వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దవారు వరకు, మద్యానికి బానిసైనట్లు సమాచారం విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించకపోతే వారి బంగారు భవిష్యత్తును చేతులారా వారే నాశనం చేసిన వాళ్లు అవుతారు. అంటూ పలువురు ప్రభాత వార్తతో పలువురు పంచుకున్నారు ఇప్పటికే మండలంలో మత్తు పదార్థాలకు యువతతో పాటు చిన్నారులు సైతం చెడు వ్యసనాలకు అలవాటు పడినట్లు తెలుస్తుంది దీనికి తోడుగా మండలంలో జోరుగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయి అని సమాచారం చాక్లెట్ల రూపంలో కిరాణా షాపులలో నిలువలు నుంచి విద్యార్థులు నే టార్గెట్ చేసుకొని వారికి మాత్రమే విక్రయాలు జరుపూ తున్నట్లు మండలంలో బలంగా వార్తలు వినబడుచున్నాయి పాఠశాలలో ఉపాధ్యాయులు... ఇండ్ల వద్ద తల్లిదండ్రులు విద్యార్థులను ఓ కంట కనిపెట్టక పోతే కళ్ళముందే పిల్లల భవిష్యత్తు బుగ్గి పాలు చేసిన వారు అవుతారని పలువురు చర్చించుకుంటున్నారు ఇప్పటికే విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను పట్టించుకోకపోవడంతో మండలంలో కొన్ని గ్రామాలలో కొందరు విద్యార్థులు, యువత మద్యానికి గంజాయికి బానిసై సైకోల మారిన ఘటనలు కోకోల్లగా మండలంలో ఉన్నాయి అందులో తుంగారం గ్రామపంచాయతీలోనే కొందరు తల్లిదండ్రులు తన పిల్లలు గంజాయికి బానిసై వారిని వేధిస్తుంటే తట్టుకోలేని ఆ తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఘటనలు కూడా ఉన్నాయి అని తెలుస్తుంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాఠశాలలల్లో మద్యం తాగుతున్న మందుబాబులపై తగు చర్యలు తీసుకుని గుడి లాంటి బడులలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుచున్నారు.




## ఘనంగా గంగ భవాని బోనాలు

ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 10 ప్రభాతవార్త :



మున్నేటి నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ గంగాభవాని దేవాలయం నందు శ్రావణమాసం మూడవ ఆదివారం సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే విధంగా గంగపుత్ర బెస్త సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. డప్పుల చప్పులతో పోతురాజుల విన్యాసాలతో మహిళలంతా అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని సామూహికంగా ఆలయానికి చేరుకొని చీర సారెలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కన్నం రమేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే విధంగా గంగమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నామని వేకువజామునే మున్నేరు నీటిని గంగమ్మకు అభిషేకించి, పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారని, గంగమ్మ తల్లి శాంతంగా ప్రవహిస్తూ పాడిపంటలు సమృద్ధిగా పండేలా ఆశీర్వదించాలని, మానవుల కు తాగునీరు సంతృప్తిగా అందాలని, మున్నేరు ఉగ్రరూపం దాల్చకుండా మానవ వనరులకు ఎటువంటి నష్టం కలగకుండా చూడాలని గంగమ్మ తల్లిని వేడుకున్నామని తెలిపారు . కార్యదర్శి గోధుమల శ్రీనివాసరావుమాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలంతా గంగమ్మ తల్లికి ఐకమత్యంగా బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, కోరిన వారి కొంగుబంగారంగా అమ్మవారు అందరికీ ఆశీస్సులు అందిస్తుందని కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కన్నం వైష్ణవి, జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ, నగర అధ్యక్షులు చేతి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు వంగాల వెంకట్ సింగం అంజయ్య జూబ్లీ పుర సారధి నగర్ సంఘం కోశాధికారి సోమనబోయిన కుమార్, నాయకులు చేతి శ్రీనివాస్, అంబటి రఘుబాబు, నరుగుల బలరాంశంకర్, పిల్లి ఐలేష్, అంబటి నవీన్ , పూస నరసింహారావు, కన్నం సందీప్, మైస కుమారస్వామి, పూజారి రాజు, కన్నం నరేందర్, తవిడబోయిన వీరేందర్, సోమనబోయిన సత్యం, మైస నవీన్, పిల్లి ఐలేష్, లెల్లల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలిటెక్నిక్‌లో స్పాట్ కౌన్సెలింగ్ ప్రవేశం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 11 న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ 2025 లో ఉత్తీర్ణులైన వారు, పాలిసెట్ రాయని వారు పదో తరగతిలో ఉత్తీర్ణులై ఉన్న విద్యార్థులు (మొదటి ప్రాధాన్యత పాలిసెట్ రాసిన వారికి ఉంటుంది) సోమవారం ఉదయం 11 గంటలకల్లా ధరఖాస్తు పత్రంతో పాటు అన్నీ సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలను జత చేయాలనీ కూడా సుచించారు. కళాశాలలో మిగిలిపోయిన డిప్లమా ఇన్ సివిల్, మెకానికల్, మెట్లర్జీ విభాగాలలో ఖాళీలు ఉన్నాయని అంతేకాకుండా ఐఐటి, ఎన్ఐటి విద్యనభ్యసించిన, నిష్టాతులైన అధ్యాపక బృందం ఉందని. సద్వినం చేసుకోవాలని కోరారు వివరాలకు కళాశాలలో సంప్రదించాలని, స్పాట్ అడ్మిషన్ల పొందినవారు తప్పనిసరిగా ఒరిజినల్ టీసీ తో పాటు ఇతర్ర ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు.

# బోనమెత్తిన పల్లెలు

**అశ్వాపురం (ప్రభాతవార్త) :**

అశ్వాపురం మండలంలోని పలు గ్రామాలలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలు అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని , వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ అశ్వాపురం మండలం లోని పలు గ్రామాలలో ముత్యాలమ్మ అమ్మవారికి రంగ రంగ వైభవంగా అత్యంత ఘనంగా బోనాలు సమర్పించారు. గ్రామంలోని మహిళా భక్తులు,రైతులు,వ్యవసాయ కూలీలు మేళతాళాలతో ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్దకు వెళ్లి బోనం ప్రసాదం నైవేద్యంగా పెట్టి కోళ్లు మేకలతో మొక్కలు చెల్లించుకున్నారు. ప్రతి ఏడాది గ్రామాలలో ప్రతి ఇంటికి అన్నీ కాపాడే ఇంటి దేవత ఊరి పోలిమెరలో ఉంటూ గ్రామాన్ని కాపాడే ముత్యాలమ్మ అమ్మవారిని శ్రావణమాసంలో సొంత కూతురు ఇంటికి వచ్చినప్పుడు ప్రేమగా భోజనం పెట్టినట్లు అమ్మవారికి ప్రీతికరమైన బోన ఉండి ప్రసాదం తో పాటు చీరసారలు సమర్పిస్తారు ఒక కుటుంబం తమ కుమార్తె తమ ఇంటికి తిరిగి వస్తే ఎంత ప్రేమగా స్వాగతిస్తారో ఆ



విధంగా అదేవిధంగా భక్తులు అమ్మవారికి ఆప్యాయత అనురాగాలతో సంప్రదాయ పద్ధతిలో బోనాలు సమర్పించారు. పల్లె పల్లెలంతా కదిలి ఉదయాన్నే తలస్నానాలు చేసి బోనం తయారుచేసి అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తమ తమ కుటుంబాల ను చల్లగా చూడాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమాలకు గ్రామ పెద్దలు ఆయా గ్రామాల్లో నేతృత్వం వహించారు.

## ఘనంగా బోనాల పండుగ

**పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 10:**

తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటే ముత్యాలమ్మ బోనాలు వేడుకలను మండల వ్యాప్తంగా గ్రామ దేవత అయినా ముత్యాలమ్మ ఆలయాల వద్ద ఆదివారం ఘనంగ మహిళా భక్తులు నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లీ మమ్ములను సల్లంగా చూడు తల్లి అంటూ గ్రామ ప్రజలు ప్రసాదాలు అందించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటే ముత్యాలమ్మ బోనాలు పండుగకు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన బంధుమిత్రులతో గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది.శ్రావణ శుక్రవారం రెండో శనివారం,ఆదివారం సెలవు దినం కావడంతో సుదూర ప్రాంతాలలో నివాసం ఉంటున్నవారు తమ స్వగ్రామంలో జరిగే వేడుకకు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. దున్నేపల్లి పంచాయతీ రెడ్డిగూడెం గ్రామంలో బోనాల వేడుకలను మహిళా భక్తులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు



కొత్త మట్టి కుండను పసుపు కుంకుమలతో అలంకరించి ఆ కుండలో కొత్త బియ్యం, పాలు, బెల్లం వేసి ప్రసాదాన్ని తయారు చేశారు. తర్వాత ఆ కుండపై మరో కుండలో దీపాన్ని ఉంచి కుండ చుట్టూ వేపాకులు కట్టి డప్పు చెప్పులతో మహిళలు దర్శనానికి ఊరేగింపుగా తరలి వెళ్లారు. ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దీవెనతో పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా మణుగూరు మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.11.75లక్షల విలువగల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో పర్యటించి రూ.35లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా ప్రతినిరుపేద కుటుంబానికి వర్తింపజేస్తానన్నారు. పినపాక నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరువచ్చాయని, మరో 1000ఇండ్లను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి ఇచ్చారని ఆయన అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఖచ్చితంగా వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని, బిల్లులు వెంటవెంటనే నేరుగా వారి ఖాతాల్లో జమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, డీటీ రామారావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, పీఆర్ఏఈ వంశీ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తాటి భిక్షం, నాగేశ్వరరావు, సైదులు, పాల్వంచ రాములు తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

**- మణుగూరు మండల అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :**

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు వెంటనే ఆపాలని మణుగూరు మండల అఖిలపక్షపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక మౌనికా రెస్టారెంట్ ఫంక్షన్‌హాలులో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలపక్షపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. పాలస్తీనాపై ఇజ్రాయిల్ అమానుషంగా దాడులుచేస్తూ మారణహోమాన్ని సృష్టిస్తుందన్నారు. ఎంతోమందిని విచక్షణారహితంగా చంపుతూ ప్రజలకు ఆహారం, మందులు అందకుండా చేసి అమానుషంగా ప్రవర్తిస్తుందని ఇది ఎంతో దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు. ప్రతిఒక్కరు ఈ దాడులను తీవ్రంగా



ఖండించాలని వారు కోరారు. అమెరికా భారత్‌పై సుంకాలు విధించడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) నాయకులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు కుంటా లక్ష్మణ్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సాగర్, సీపీఐ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు వట్టం నారాయణదొర, వాసిరెడ్డి చలపతి రావు, ట్రేడ్‌యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) నాయకులు మల్లెల రామయ్య, పి.సంజీవరెడ్డి, ఐఎఫ్‌టీయూ నాయకులు ఎం.నాగేశ్వరరావు, పి.నాగార్జున, ముస్లిం మిల్లత్ కమిటీ నాయకులు సిరాజ్‌పాష, బాబా, జమాతే ఇస్లామిక్ హింద్ నాయకులు రఫీ, ప్రజాస్వామికవాది సాగర్ తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 12న కొమరంభీమ్ విగ్రహ ప్రతిష్ట

**- మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ చందా లింగయ్యదొర**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :**



ఈ నెల 12న మణుగూరులోని భద్రాద్రి థర్మల్‌పవర్‌స్టేషన్(బీటీపీఎస్) ప్రధాన గేటు పక్కన కొమరంభీమ్ విగ్రహ ప్రతిష్ట ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర శిశుసంక్షేమ శాఖమంత్రి సీతక్క, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరవుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ చందా లింగయ్యదొర తెలిపారు. ఆయన ఆదివారం స్థానిక డీవీగ్రాండ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీలను బానిససంకెళ్ల నుంచి విముక్తి కలిగించేందుకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మన్యంవీరుడు కొమరంభీమ్ విగ్రహ ప్రతిష్టకు పెద్దఎత్తున ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజలు, యువకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బీటీపీఎస్ భూనిర్వాసితుల సంఘం, జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భద్రాద్రి పవర్‌ప్లాంటు నిర్మాణంలో భాగంగా భూనిర్వాసితులైన ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. నిర్వాసితులకు నష్టపరిహారం పంపిణీ విషయంలో సుమారు రూ.400కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. కేవలం రూ.50కోట్ల పరిహారం మాత్రమే అందజేశారన్నారు. మొత్తం 480మంది నిర్వాసితులుంటే కేవలం 78మంది గిరిజనులకు మాత్రమే నష్టపరిహారం అందిందని, మిగిలిన 402మందికి బినామీ రూపంలో పరిహారం అందిందన్నారు. ఎంతోమంది బినామీల దగ్గర డబ్బులు తీసుకొని వారిపేర్లతో దొంగపత్రాలు సృష్టించి వచ్చిన పరిహారాన్ని పంచుకునేలా రెవెన్యూ అధికారుల దందా కొనసాగిందని అన్నారు. ఆర్టీఐ ద్వారా మొత్తం నిర్వాసితుల సమాచారం సేకరించామని, ఈ విషయాన్ని త్వరలోనే విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదుచేసి విచారణ జరిగేలా చర్యలు చేపడతామన ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటరమణ, కృష్ణ, సాంబశివరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కామ్రేడ్ అయోధ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బొల్లోజు అయోధ్యాచారి కుటుంబసభ్యులను ఆదివారం రామానుజవరం గ్రామంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు. తొలుత అయోధ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మికుమారి, జంగం మోహన్‌రావు, జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీర్నాకి నవీన్, సీపీఐ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తే, ప్రతి పక్షం మౌనం వహిస్తుంది

**- బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ఎంఆర్పిస్ లక్ష్యం**

**- మేనిఫెస్టోలో ప్రకటించిన ఆసరా పెన్షన్లు ప్రభుత్వం వెంటనే అందించాలి**

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ**



**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 10:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకటించిన వికలాంగుల ఆసరా పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తుందని, ఇంత జరుగుతున్న ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ మౌనం వహిస్తూ బడుగు బలహీన వర్గ పేద ప్రజల ఇబ్బందులు కనీసం పట్టించకుండా ఆ పార్టీ అధినాయకుడు ప్రాముఖ్యత దేశంలోని అసమర్ధ ప్రతిపక్ష నాయకుడుగా కెసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు.మండల పరిధిలోని ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన వికలాంగుల, వితంతు,ఒంటరి, మహిళ,వృద్ధుల పెన్షన్ దారుల దివ్యాంగుల మహా గర్జన సన్నాహక సదస్సు కార్యక్రమానికి అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్లు 20 నెలలుగా ఇవ్వడం లేదని 50 లక్షల మంది పెన్షన్ అందుకొనే పేదవాళ్ళు నెలకు 1000 కోట్లు నష్టపోతూన్నారన్నారు. పెన్షన్ దారులకు దక్కాల్సి న సొమ్ము ఎటు పోయయని,ఎవరికి ఇచ్చారని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తే ప్రతిపక్షంలో ఉన్న నాయకులు పేదల ప్రక్షాన అండగా ఉండి ప్రభుత్వాన్ని నిలదీయాల్సి ంది పోయి ఫామ్ హౌస్ కి కెసిఆర్ పరిమితమయ్యారని ఆయన విమర్శించారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి హయంలో వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు



ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ సరిపోక ఇబ్బంది పడుతుంటే వారి తరఫున ఎమ్మార్పీఎస్ నిలబడి పెన్షన్ లను పెంచేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చామని ఆయన అన్నారు. పేద ప్రజలకు,వారి పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చి కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం అందించు కోలేని పరిస్థితుల్లో వారి తరఫున తాను నిలబడి రాష్ట్రవ్యాప్తంగా బాధితులు చేత ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి పేదలకు సైతం కార్పొరేట్ వైద్యశాలలో ఉచితంగా వైద్యం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టేలా ఎంఆర్పీఎస్, వికలాంగుల వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్)ఆధ్వర్యంలో అలుపెరగని కృషి చేయడం జరిగిందని ఆయన అన్నారు.పేద కుటుంబంలో పుట్టిన తాను పేదలకు జరిగే అన్యాయాన్ని ప్రశ్నించే క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధుల, వితంతుల,ఒంటరి మహిళ,వికలాంగుల వద్దకే వెళ్లి సెప్టెంబర్ 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే దివ్యాంగుల మహా గర్జన సమావేశాన్ని విజయవంతం చేయడానికి సభలు సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగుల మహాగర్జన సమావేశంలో బాధితులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని,ప్రభుత్వం మెడలు వంచి ఎన్నికలకు ముందు ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్,వృద్ధులు మహిళలు,ఒంటరి మహిళలకు 4000 రూపాయల పెన్షన్, అందేలా పోరాటం చేయాలని అయన పిలుపునిచ్చారు. అదేవిధంగా పేద ప్రజలందరికీ రేషన్ కార్డులు అందించి ఉచితంగా బియ్యం పంపిణీ చేయడంలో ఉద్యమ పాత్ర పోషించి విజయవంతం చేయడం జరిగిందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుంది కానీ అంగవైకల్యం ఉండి కుటుంబ సభ్యులకు భారంగా ఉన్న వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచి ఇవ్వడంలో విఫలం అయిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. భూములు ఉన్న భూస్వాములకు రైతుబంధు ఇస్తున్నారు కానీ ఏ పని చేయలేని కనీసం తమని తాము పోషించుకోలేని పరిస్థితులు ఉన్న వికలాంగులకు, దివ్యాంగులకు మాత్రం కనీసం పెన్షన్లు పెంచి ఇవ్వడం లేదని విమర్శించారు. పెన్షన్ మీద ఆధారపడే పేదవారి సమస్యల్ని ఎవరు పట్టించుకోని పరిస్థిలోనే ఎమ్మార్పీఎస్ బడుగు బలహీన పేద వర్గాల ప్రధాన సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వల్లెపూగు వెంకటేశ్వర్లు,చెంగల గురునాధం, సోంపల్లి తిరుపతి,వరికేల్లా వీర్రాజు,వాల్లెపోగు రాము,తోకల సాయి, కృష్ణ,ఇసంపల్లి కృష్ణ,వెంకటేశ్వర్లు, కల్తీ లక్ష్మణ్ మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుంచి వచ్చిన దివ్యాంగులు, వృద్ధులు, వికలాంగులు పాల్గొన్నారు.

# నులిపురుగులను నలిపేద్దాం...

**- జిల్లాలో 3.36.136 లక్షల మంది పిల్లలకు మాత్రలు**

**- 18న మాపప్ డే...**

**- నేడు జిల్లా వ్యాప్తంగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ**

**- డీఎంహెచ్వో డాక్టర్ జయలక్ష్మీ**



**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం అనేది భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 11, 18వ తేదీలలో నిర్వహించే ఒక ప్రధాన కార్యక్రమం అని డీఎంహెచ్వో డాక్టర్ జయలక్ష్మి అన్నారు. జిల్లాలో 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారి లక్ష్యంగా 3,36,136 లక్షల మంది ఉన్నారని డాక్టర్ జయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమం 2060 అంగన్వాడీ కేంద్రాలు, 1771 పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించబడుతుంది. మదర్సాలు, ఐటిఐ, ప్లే స్కూల్ భవిత పాఠశాలలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. అన్ని తల్లిదండ్రులు నులిపురుగుల నిర్మూలన దినోత్సవం గురించి తెలుసుకోవాలని ఆమె అన్నారు. ఆ రోజున చేతులు కడుక్కోవడానికి పద్ధతులను ప్రదర్శించాలి, తినడానికి ముందు, మలవిసర్జన తర్వాత చేతులు కడుక్కోవడం గురించి అవగాహన కల్పించాలి. జిల్లాలో ఆగస్టు 11వ తేదీని అమలు చేయడానికి అన్ని సన్నాహక పనులు పూర్తయ్యాయి. ప్రతి బిడ్డ అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని తెలిపారు. ఇది ఉపయోగకరంగా ఉంటుందన్నారు.అల్బెండజోల్ మాత్రల నిర్వహణతో సామూహిక నులిపురుగుల నిర్మూలన ద్వారా పిల్లలు, కౌమారదశలో (1–19 సంవత్సరాల వయస్సు) నులిపురుగుల ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి పిల్లల ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్యా ఫలితాలను మెరుగుపరచండి.పేగు నులిపురుగుల ఇన్ఫెక్షన్ల (నేల ద్వారా సంక్రమించే హెల్మిన్త్లు) గురించి అవగాహన పెంచండి.పరిశుభ్రత మరియు పారిశుధ్య పద్ధతులను ప్రోత్సహించండి.

1. పర్యవేక్షణలో పిల్లలకు నమలగల మాత్రను ఇస్తారు.
2. ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ కార్యకర్తలకు ముందుగానే శిక్షణ ఇస్తారు.
3. ఐఈసీ (సమాచారం, విద్య, కమ్యూనికేషన్) ప్రచారాలు తల్లిదండ్రులు, సమాజాలలో అవగాహన పెంచుతాయి.

నులిపురుగుల నిర్మూలన ఎందుకు ముఖ్యమైనదిరక్తహీనత, పోషకాహార లోపం మరియు బలహీనమైన మానసిక, శారీరక అభివృద్ధిని నివారిస్తుంది.పాఠశాల గైర్హాజరీని తగ్గిస్తుంది. పనితీరును పెంచుతుంది.రక్తహీనత నియంత్రణ మరియు పోషకాహార మిషన్ల వంటి ఇతర ఆరోగ్య కార్యక్రమాలలో మెరుగైన ఫలితాలను సాధించడంలో సహాయపడుతుంది.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## సంజీవ్ నాయక్‌కు సన్మానం..

**ఇల్లందుటౌన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**



అమ్మవారి శ్రావణమాస బోనాల సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్ హాజరు కాగా బిఆర్ఎస్ నాయకులు, సత్యనారాయణపురం గ్రామ ప్రజలు ఆయనను ఘనంగా సన్మానించారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామం నందు ఆదివారం అమ్మవారికి బిఆర్ఎస్ నాయకులు ఘనంగా పూజలు చేశారు. అమ్మవారికి పూజలు చేసిన సంజీవ్ నాయక్ ఇల్లందు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు ఎస్ కె. నబి, టేకులపల్లి పార్టీ ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, నాయకులు లలిత్ పాసి, మూలగుండ్ల ఉపేందర్, పరికపల్లి రవి, చిన్నారి, ఇమ్రాన్, డాక్టర్ రఫీ, డాక్టర్ పాషా, రఘువీరారెడ్డి, గోపి, పికే. శ్రీను, సైదులు, మదర్ బి, భాగ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా గ్రామ దేవత పోచమ్మకు బోనాలు

**ఇల్లందు, అర్బన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**



శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల ఉత్సవాల్లో భాగమైన గ్రామ దేవత అయిన పోచమ్మ బోనాలను రెండవ వార్డులో అన్ని ప్రజలంతా అత్యంత ఘనంగా ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ మేరకు గ్రామస్తులంతా భారీ సంఖ్యలో బోనాలు ఎత్తుకొని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు బోనాలు సమర్పించారు. ప్రజలు సుఖసంతోషాలతో వర్థిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ మాజీ కౌన్సిలర్ కటకం పద్మావత,వార్డు పెద్దలు కందగట్ల బిక్షపతి ,నీలకంఠం వెంకటేశ్వర్లు, నీలకంఠ నారాయణ ,నీలకంఠం కరుణాకర్, గుండా రాములు ,కుసుమ సత్తయ్య, పగడాల మహేష్ , శ్యామల శ్రీనివాస ,సాంబయ్య , కొంగలు ఓం ప్రకాష్ , కొంగల రమేష్ , కటకం నరసయ్య, నడిగోటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో నేడు గ్రీవెన్స్‌డే

**కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:**

ఆగస్టు 11 వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# హర్ ఘర్ తిరంగాపై బిజెపి మండల స్థాయి కార్యశాల

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 10 (ప్రభాతవార్త):

మండల కేంద్రం అశ్వారావుపేటలోని శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో హర్‌ఘర్‌తిరంగాపై మండల స్థాయి కార్యశాల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు మెట్టా వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీఅధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై కార్యశాల ను ఉద్దేశించిప్రసంగించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యదినోత్స వాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యకర్తలు ప్రజలతో కలిసి హర్‌ఘర్ తిరంగ, తిరంగ యాత్ర కార్యక్రమాలను నిర్వహిస్తూ దేశ సమైక్యత, సమగ్రతకోసం ప్రతిజ్ఞచేయాలన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడి దృఢమైన సంకల్పం,నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్య సాహసాలు, దేశ ప్రజల ఉమ్మడిఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని



అన్నారు. మోడీ బలమైన నాయకత్వంలో కొత్త నునంపన్న, బలమైన, ఆత్మనిర్భర్ భారత్‌కునిదర్శనం ప్రతీ పౌరుడికి గర్వకారణం అన్నారు. ఆపరేషన్ సింధూర్ అఖండవిజయం తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలుఘనంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. హర్ ఘర్ తిరంగా అభియాన్‌లోప్రజలు ఉత్సాహంగా పాల్గొని పేద, ధనిక, చిన్న, పెద్ద అనే తేడాలేకుండాప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలన్నారు.త్రివర్ణపతాకం మనల్ని ఐక్యంగా కలిపి ఉంచుతుందని పేర్కొన్నారు. కావునతిరంగ యాత్ర ఘనంగా నిర్వహించేందుకు యువమోర్చా, మహిళ మోర్చా ప్రధాన పాత్రపోషించి ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. మన భద్రతబలగాలను ప్రశంశిస్తూ బలిదానాలమైన ఆరి ఆయుధ సామగ్రి ప్లకార్డులుప్రదర్శించలన్నారు. అలాగే స్వచ్ఛతా కార్యక్రమాలు, ప్రాణాలు అర్పించినపోలీస్ కుటుంబాలను సన్మానించడం, విభజన గాయాల స్మృతిదినం సందర్భంగా తగినబ్యానర్లు , ప్లకార్డులతో మౌన ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు ఎస్‌వివిటి కొండయ్య, ప్రధానకార్యదర్శిలు పమిడి లక్ష్మి నారాయణ, రాయుడు ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుకొనెవరపు రాజేష్, రావిక్రింది కుమార్ రాజా, బూడిపూడి శ్రీను, శీమకుర్తిసుబ్బారావు, వేముల శ్రీను, పెద్దమళ్ళ పుల్లారావు, నడిపల్లి చందు, బాణాలసునీత, మేడవరపు కృష్ణచైతన్య, దువకుంట్ల శ్రీనివాసరావు, పాంద్రంకికనకరాజు, పమిడి సహదేవ్, కొనకళ్ళ తాతారావు, బద్దె రమాదేవి, పచ్చినీళ్లసుమలత, వార రాజేశ్వరి ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మ ఆశయ సాధన కోసం పునరంకితం అవుదాం : సత్యం

చిలుకూరు ఆగస్టు 10 ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు. స్వాతంత్ర్య సమరయోధురాలు దొడ్డ పద్మ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన దొడ్డ పద్మ సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దొడ్డ పద్మ సమాజం పట్ల సానుకూలత దృక్పథం ఉన్న వ్యక్తి అని ఆమె జీవితం చరిత్ర అని ప్రజా పోరాటంతోనే ఆమె జీవితం ముడిపడిందని అన్నారు. మహిళలు బయటకు రాని రోజుల్లోనే సాయుధ పోరాటంలో ఆమె పాల్గొనడం చరిత్రాత్మకం అని సమాజంలో అందరూ సమానంగా బ్రతకాలి అనే సోషలిజం సిద్ధాంతం నమ్మిన వ్యక్తి దొడ్డ పద్మ అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా దొడ్డ నరసయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు డాక్టర్ జాస్తి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ డాక్టర్ అందే సత్యం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఒక్క వంతుల కోటేశ్వరరావు ముత్తవరపు పాండురంగారావు మేకల శ్రీనివాస్ గుండు వెంకటేశ్వర్లు దేవారం మల్లేశ్వరి చేపూరి కొండల్ షేకు సాయిబెల్లి చిలువేరు ఆంజనేయ నంద్యాల రామిరెడ్డి సుల్తాని వెంకటేశ్వర్లు శ్రీరాపురపు శ్రీనివాస్ బాలే బోయిన రాంబాబు మాదారపు కొండల్‌లక్ష్మయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు



అనంతగిరి ఆగస్టు 10 ప్రభాత వార్త:

తెలంగాణ జీవన విధానం,సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని వనపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఖాంక్షి చారు.మండల ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతి బోనాల ఉత్సవ వైభవాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునుకు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# బోనాల పండుగ

నడిగూడెం, ఆగస్టు 10, (ప్రభాతవార్త):

మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా భక్తిశ్రద్ధలతో శ్రద్ధలతో జరుపుకున్నారు. కుండలను ఆకర్షణీయంగా అలంకరించి బోనాలను నెత్తిపై పెట్టుకుని గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని పంటలు మంచిగా పండాలని ప్రార్థించారు. కోరిన కోరికలు వేరాలని వేడుకున్నారు.

# శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



మునగాల ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నూతన గృహప్రవేశ, పుట్టినరోజు వేడుకలకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరయ్యారు. గ్రామానికి చెందిన నారగాని. కృష్ణ నూతన గృహ ప్రవేశం, సిరికొండ నవీన్ కుమారుడి మొదటి పుట్టినరోజు సందర్భంగా వేడుకలు హాజరై వారిని ఆశీర్వదించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని కోదాడ నియోజకవర్గ అభివృద్ధి కి తన వంతు కృషి అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు నల్లపాటి.శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల. జానకి రెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి, కాసర్ల. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి



కోదాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త:

యువత తాము ఎంచుకున్న క్రీడలలో రాణించి జాతీయస్థాయిలో కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువకులు తమకు నచ్చిన క్రీడలలో నైపుణ్యం సాధించి కోదాడ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు చెడు వ్యసనాలకు లోను కాకుండా, పట్టుదలతో కృషి చేసి క్రీడా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, దాతలు వేనేపల్లి శ్రీనివాసరావు, మహేంద్ర కుమార, రెవెన్యూ అధికారి జానకిరామ్ రెడ్డి, పాల్గొన్నారు.




# ఎస్ టి ఎఫ్ ఐ ప్రధాన కార్యదర్శిగా రవి

దమ్మపేట రూరల్ ఆగస్టు 10 (ప్రభాతవార్త)




:ఎస్ టి ఎఫ్ ఐ నూతన ప్రధాన కార్యదర్శిగా చావా రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక పట్ల టీఎస్ యుటిఎఫ్ దమ్మపేట మండల కమిటీ ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేసింది. కలకత్తా నగరంలో జరుగుతున్న ఎస్ టి ఎఫ్ ఐ 9 వ రజితోత్సవ మహాసభలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలోని ఏడు లక్షల మంది ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహించే స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నూతన ప్రధాన కార్యదర్శిగా, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి బాధ్యతలు చేపట్టడం సంతోషకరమన్నారు.గత 30 సంవత్సరాల నుండి ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్యారంగం, అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ,ప్రభుత్వ నిర్బంధ లను కేసులు, ఎదుర్కొని ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాడారని గత ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యాన్ని రద్దుచేసి నిర్బంధాలకు గురిచేసిన రాజీలేని పోరాటం చేసి పిఆర్సీ విడుదలకు కృషి చేయడమే కాకుండా ఉపాధ్యాయులకు పదోన్నతులు కోసం కృషి చేశారన్నారు.మండల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మండల స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసి అఖిలభారత ఉపాధ్యాయ సంఘానికి నాయకత్వం వహించడం గర్వకారణమన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి ఆర్. ప్రసాద్, ఉపాధ్యక్షులు జె.సురేష్, పి. వెంకట నరసమ్మ, ఆర్థిక కార్యదర్శి బి. వినోద్ కుమార్, కె.జె. రామాచారి, ఐటీడీఏ సబ్ కమిటీ సభ్యులు కారం లక్ష్మయ్య, రాంబాబు, వీరస్వామి, విప్పర్తి సత్యనారాయణ, సాయిబాబు, రమాదేవి, కనకదుర్గ తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ




దమ్మపేట రూరల్ ఆగస్టు 10 ప్రభాతవార్త

:పాల్వంచ సబ్ డివిజన్ పోలీస్ అధికారి దమ్ము పేట పోలీస్ స్టేషన్లో సాధారణ తనిఖీ చేపట్టారు. సాధారణ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లోని రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. కేసు విచారణలో సిబ్బంది యొక్క అవసరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ, దమ్మపేట ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం.

కోదాడ, ఆగస్టు 10, (ప్రభాతవార్త):

ప్రతిభ కలిగి పేదరికంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సహకారం అందించి అండగా ఉంటామని కాకతీయ సేవా సమితి సభ్యులు తెలిపారు. ఆదివారం బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద నిరుపేద కుటుంబాలకు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు, కుల మతాలకు అతీతంగా ప్రతిభ కలిగి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 16 మంది విద్యార్థులకు మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీ నారాయణ ధర్మపత్ని వీరేపల్లి సత్యవతి స్మారకార్థం 3 లక్షల 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మాట్లాడారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కులాలకు,మతాలకు అతీతంగా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. గతంలో కూడా ఎంతోమందికి తమ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థికంగా సహకారం అందించామన్నారు. సహకారాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగి ఇతరులకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరి సురేష్, రావెళ్ల సీతారామయ్య, వీరేపల్లి సుబ్బారావు, డాక్టర్ జాస్తి సుబ్బారావు, ముత్తవరపు పాండురంగారావు, రామారావు, గంట సత్యనారాయణ, కొత్త బ్రహ్మయ్య, వీరేపల్లి నాగేశ్వరరావు, కొత్త రాంబాబు, తమ్మినేని భ్రమరాంబ, కాకర్ల వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం



**కామేపల్లి,ఆగస్టు 10 (ప్రభాతవార్త):**
కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు మేనకోడలు దేవికా రాణి జయంత్ పెళ్లి వేడుకలో ముఖ్య అతిథిగా ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపి టిసి రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్,తోటకూ రి శివయ్య,షేక్ ఫత్తే అహ్మద్,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ ఆదివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మం హరిత గార్డెన్స్ లో జరిగిన ఈ వివా కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ డైరెక్టర్ చిగురు ప్రభాకర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ వేణు,మండల కాంగ్రెస్ నాయకులు నల్ల మోతు వెంకట నరసయ్య,వంకాయలపాటి సత్య నారాయణ,వడ్డే వెంకటయ్య తదితరులు పాల్గొ ని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రైతు బీమా కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి



**కామేపల్లి,ఆగస్టు 10 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండల పరిధిలోని గోవిందాల, బర్లగూడెం,కొమ్మినేపల్లి, మద్దులపల్లి,కామేపల్లి, గరిడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయలలోరైతు బీమా పథకానికి సంబంధించి కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతుల వివరాలు,59 సంవ త్సరాల కంటే ఎక్కువగా ఉన్న అర్హత లేని రైతుల పేర్లు తో కూడిన జాబితాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నోటీసు బోర్డులపై ప్రదర్శించారు.రైతులు నోటీసు బోర్డుపై ఉంచిన జాబితాను పరిశీలించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్యా తారా దేవి కోరారు.ఈ కార్యక్రమంలో పొన్నెకల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి.ఉష,కొమ్మినేపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి.భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావుసింగ్,రైతులు భూక్యా బీమా,బోడా మంగ్యాజీ నాయక్,హట్కర్ రాంబాబు,మాలోత్ బావ్ సింగ్, బి.లక్ష్మీ నారాయణ,కాట్రాల రాం బాబు,సుంకిరెడ్డి దామోదర్ రెడ్డి,నూకల మల్ల య్య, కొర్ర రాములు,అజ్మీర రాజు,శేషయ్య తది తరులు పాల్గొన్నారు.
తొలుత రైతు బీమా దరఖాస్తులపై ఏవో తారా దేవి పలు సూచనలు చేశారు.5 జూన్ 2025 నాటికి కొత్తగా వచ్చిన పట్టాదారు పాసు పుస్తకం కలిగి, వయసు 18 నుంచి 59 ( 14.8.1966 నుండి 14.8.2007 మధ్య జన్మించిన వారై ఉండాలి)సంవత్సరాల వయసు కలిగిన రైతులు రైతు బీమా పథకం కొరకు ఆయా వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమ పథకానికి దరఖాస్తు చేసుకోవా లని కోరారు.గతంలో రైతు బీమా చేయించుకు న్న రైతులు బీమా లో మార్పులు చేర్పులు ఆధార్ లేదా నామిని చనిపోతే మార్పులు కొరకు మాత్రం చివరి తేదీ ఈనెల 12 అన్నారు.13న రైతు బీమా పథకం కొరకు దరఖాస్తు చేయుటకు ఆఖరి తేదీ అని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు పత్రానికి రైతు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,నామిని ఆధార్ కార్డు జిరాక్స్,ఆధార్ కార్డు లో 18 సంవత్సరాలు నుంచి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతు లు మాత్రమే రైతు బీమా కొరకు దరఖాస్తు చేసు కోవాలని కోరారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

**కారేపల్లి: ఆగస్టు 10 (ప్రభాతవార్త)**
పేరుపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పర్స సత్యసాయి(58) అనారోగ్యంతో శనివారం రాత్రి హైదరాబాద్ లో మృతి చెందారు గతంలో మండలం లో పనిచేసే బదిలీపై ఖమ్మం వెళ్లారు.. ఖమ్మంలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న సత్యసాయి క్యాన్సర్ వ్యాధి రావడంతో 18 ఇల్లందు నెలల క్రితం క్రితం లాంగ్ లీవ్ పెట్టారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య ,ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఉపాధ్యాయుల మృతి పట్ల మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు పలువురు గ్రామస్తులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు

## గంగమ్మ గుడి నిర్మాణపు పనులకు శంకుస్థాపన



**కారేపల్లి ఆగస్టు 10 (ప్రభాతవార్త)**
సింగరేణిమండల పరిధిలోని లింగం బంజరలో ఆదివారం గంగమ్మ తల్లి గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఆ గ్రామానికి చెందిన రేళ్ల సత్యనారాయణ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని వితరణగా ఇచ్చారు.ప్రముఖ పురోహితుడు గోదావరి ఈశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో బంజర తుమ్మలకుంట ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ తల్లి గుడి చైర్మన్ పురం అంజయ్య, కమిటీ సభ్యులు బడుగుల శీను,పురం రామారాజు,బడుగుల చిన్న లింగయ్య,భూక్యం కృష్ణ,భూక్యం రామారావు,మొగిలిచర్ల రాంబాబు,యాదవ కుల సంఘం పెద్దలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కొత్త పాస్ పుస్తకాలు వచ్చిన వారు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**కారేపల్లి: ఆగస్టు 10 (ప్రభాతవార్త)**



మండలంలో జూన్ 5 వరకు కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు , ఇంతవరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని రైతులు వెంటనే రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. కారేపల్లిలో ఆయన మాట్లాడుతూ రైతు బీమా కు సంబంధించి 18 నుండి 59 సంవత్సరాల వయసున్న రైతులు మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, అప్లికేషన్ ఫామ్ నింపి సోమవారం ఉదయం 10 గంటలకు సింగరేణి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో ఇవ్వాలని తెలిపారు. ఈ దరఖాస్తులు స్వీకరించడానికి ఈనెల 13 చివరి తేదీ అని, ఆలోగా రైతులు మండల వ్యవసాయశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన వారు, ఇంతవరకు దరఖాస్తు చేసుకొని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో పేర్కొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన

**కామేపల్లి,ఆగస్టు 10 (ప్రభాత వార్త):**
ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కామేపల్లి మండల మాజీ జడ్పిటిసి సభ్యులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నా రు. వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూ వరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఇటీవల మరణించిన వారి కుటుంబా లను పరామర్శించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బాదావత్ నాగరాజు కుమారుడుజయంత్ రుషి(2) ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మరణించ డంతో ఐదవ రోజు నిర్వహిం చిన కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు మల్లి బాబు యాదవ్ పాల్గొని బాలుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు.అతి చిన్న వయసులో బాలుడు మరణించడం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలించిందని,ఆ లోటు పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు.అంతకుముందు కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన లేతాకుల మహబూబ్ రెడ్డి అరుణ ల కూతురు భవిత సునీల్ రెడ్డి( కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన వడియాల వెంకటరెడ్డి లేటు పద్మ ల కుమారుడు) ల వివాహం కె ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన చెరుకూరి వెంకన్న అనసూర్య ల కూతురు,కామేపల్లి మాజీ పి ఎ సి ఎస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు మేనకోడలు దేవికా రాణి జయంత్ చౌదరి ( కారేపల్లి మండలం కారేపల్లి గ్రామానికి చెందిన గాలి వెంకట రంగారావు రమాదేవి ల కుమారుడు) ల వివాహం వైభవంగా జరిగింది. పండితాపురం గ్రామానికి చెందిన వేముల బుచ్చాలు ఎల్లమ్మల కుమారుడు నాగేంద్రబాబు సంస్మరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల లో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్,బానోత్ నరసింహ నాయక్,మేకల మల్లిఖార్జున్ రావు,గుజ్జర్లపూ డి రాంబాబు,బానోత్ వీర నాగులు, భూక్యా వీరన్న, భూక్యా రవి,గుగులోత్ నగేష్, దారవత్, ప్రేమ్, శీలం పుల్లయ్య,పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్ర బాబు, అంబటిపూడి సత్యం,చల్ల మల్లయ్య, బానోత్ శ్రీను, గుగులోతు కిషన్, దేరంగుల తిరపయ్య,రాయల నాగ శంక ర్,జక్కంపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## విశ్వనాథ పల్లి లోముత్యాలమ్మ తల్లి కి బోనాలు



**కారేపల్లి ఆగస్టు 10 (ప్రభాతవార్త)**
మండల పరిధిలోనే విశ్వనాథపల్లి గ్రామంలో ఆదివారం గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించుకున్నారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముందుగా బొడ్రాయి (నా బీశిల) వద్దా పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ప్రదర్శనగా ముత్యాలమ్మ తల్లి ఆలయ వద్దకు చేరుకొని ముత్యాలమ్మ తల్లి కి బోనాలు తో నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారికి మొక్కిన మొక్కులను చెల్లిస్తూ మేకపోతులు, కోళ్లు కోసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తోపాటు మరి కొంత మంది గ్రామస్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుడు పోతురాజు పుల్లయ్య మృతి





**కారేపల్లి ఆగస్టు 10 (ప్రభాతవార్త)**
సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య(40) ఆదివారం మృతి చెందారు. గత మూడు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పోతురాజు పుల్లయ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, దాసరి మల్లయ్య, మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ సందర్శించి మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర, భూస్వామ్యులకు నిర్బంధాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగిన ఈ ప్రాంతంలో అమరజీవుల బాటలో పోతురాజు కుటుంబం నడిచిందన్నారు. తండ్రి పోతురాజు కోటయ్య పార్టీ సభ్యుడుగా తదుపరి పుల్లయ్య పార్టీ సభ్యుడుగా, శాఖ కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులకు గెలుపుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోతురాజు పుల్లయ్య కడవరకు పోరాడారని ఆయన మృతి కుటుంబానికే కాక పార్టీకి కూడా తీరని లోటన్నారు. పుల్లయ్య ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మృతునికిక భార్య దేవి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వజ్జా రామారావు, శాఖ కార్యదర్శులు తేజావత్ చందర్, దాసరి సైదులు, నాయకులు పచ్చిపాల రమేష్, వెంకన్న, నరసయ్య, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మూడు మోహన్. జాల సాంబ, మృతుడి సోదరులు సైదులు, నాగార్జున్ అంతిమయాత్రలో బంధుమిత్రులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి...

**- ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి..**

సత్తుపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త : ఆర్యవైశ్యులు వ్యాపార సేవా బావ రంగాల్లోనే కాకుండా రాజకీయంగా కూడా ఎదగాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు ఆర్యవైశ్యులకు పిలుపునిచ్చారు. సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం చెర్రీస్ రెస్టారెంట్ నందు ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య రాజకీయ చైతన్య సదస్సును మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, సభాధ్యక్షులు వందనపు సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రారావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో ఆర్యవైశ్యులకు సమచిత స్థానం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుంటూ, పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులకు అండగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు సోమశెట్టి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర్ జగదీష్ కుమార్, జిల్లా సమన్వయకర్త చారు గుండ్ల లక్ష్మి వెంకట నరసింహారావు, జిల్లా మెంబర్షిప్



ఇంచార్జ్ పసుమర్తి గోపాలరావు, నియోజకవర్గ ఇన్చార్జ్ పసుమర్తి వెంకట రామకృష్ణారావు, మాజీ ఎంపీటీసీ గంగిశెట్టి ప్రసాద్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసుదేవరావు, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మల్లూరు అంకమ్మరాజు, మండల కార్యదర్శి పోలిశెట్టి శ్రీ శివకుమార్ పట్టణ కార్యదర్శి వంటిపల్లి ఆదినారాయణ కోశాధికారి పెనుగొండ రమేష్, కొత్తూరు కోటేశ్వరరావు గుడిమెట్ల రామకృష్ణ దోసపాటి ప్రసాద్, చవ్వా సన్నీ, వెంసూరు మండల అధ్యక్షులు నడిపల్లి వాసు, కల్లూరు మండల అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు, నడిపల్లి సతీష్ సత్తుపల్లి నియోజకవర్గ ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల క్వార్టర్స్‌లో దొంగలు బీభత్సం...

**- ఆరు ఇళ్లల్లో తాళాలు పగలగొట్టి బంగారం వెండి నగదు చోరీ**

**- క్వార్టర్స్‌ను పరిశీలించిన క్లూస్ టీం, వేలుముద్రల నిపుణులు...**

**- దొంగల కోసం మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు...**

**- సిఐ శ్రీహరి...**

సత్తుపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త :



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి క్వార్టర్స్ లో ఆదివారం తెల్లవారుజామున క్వాటర్స్ లో లేని ఉద్యోగుల ఇళ్లలో తాళాలు పగలగొట్టి బంగారం వెండి నగదు దోచుకెళ్ళి దొంగలు బీభత్సం సృష్టించారు. సెలవుదినాలు కావడం వల్ల ఉద్యోగులు ఇళ్లకు తాళాలు వేసి ఇతర గ్రామాలకు వెళ్ళటంతో దొంగలు ఈ ఇల్లను టార్గెట్ చేసి వేసిన తాళాలు పగలగొట్టి ఇళ్లలోని బంగారం వెండి నగదు దోసుకెళ్లారు. క్వార్టర్స్ చుట్టూ ప్రహరి ఉన్నప్పటికీ పైన పెన్సింగ్, వైర్లను దొంగలు కట్ చేసి గోడ దూకి క్వార్టర్స్ లోకి వచ్చిన దృశ్యాలను సిసి కెమెరాపుటేజీ ద్వారా పోలీసులు కాలనీవాసులు గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు ముగ్గురు లేదా నలుగురు ముఖాలకే మాస్కులు ధరించుకొని ఈ దొంగతనాలకే పాల్పడ్డట్టు ఆ దృశ్యాలను బట్టి తెలుస్తుంది. ఈ క్వాటర్స్ లో ఎం సి మోడల్ బ్లాకుల్లో మూడు ఇళ్లలో, ఎండి బ్లాక్ లో మూడు ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు దొరబడ్డారు. చోరీకి గురైన ఈ క్వార్టర్స్ లో బాధితులు తెలిపిన వివరాలు



ప్రకారం, అశోక్ ఇంట్లో నాలుగు తులాలు బంగారం అరకేజీ వెండి, అఖిల్ ఇంట్లో మూడు తులాల బంగారం అరకేజీ వెండి 7వేల రూపాయలు నగదు, సేలం రాజు ఇంట్లో 20000 రూపాయలు నగదు ఎండి సాదిక్ ఇంట్లో నాలుగు తులాల బంగారం 40, తులాలు వెండి కాంతి సుధాకర్ ఇంట్లో 30 వేలు నగదు, నసీంఖాన్ ఇంట్లో 20 తులాల వెండి చొప్పున గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్లల్లో తాళాలు పగలగొట్టి దో సుకెళ్లినట్లు బాధితులు విలేకరులకు తెలిపారు. ఇదే తరహాలో ఈ క్వార్టర్స్ లో గత ఆరు నెలల క్రితం 8 ఇళ్లలో దాదాపు కోటి రూపాయలు విలువచేసే బంగారం వెండి నగదు దొంగలు దోచుకెళ్లి ఆనాడు బీభత్సం సృష్టించారు. నేటికీ చోరీకి గురైన సొత్తు బాధితులకు రికవరీ కాకపోవటంతో, మరలా రెండోసారి ఇదే తరహాలో దొంగలు బీభత్సం సృష్టించడంతో క్వార్టర్స్ లో నివాసం ఉంటానికి ఉద్యోగస్తులు కుటుంబాలు భయాందోళనలకు గురవుతున్నారు. దొంగలు కోసం మూడు బృందాలు ఏర్పాటు సీఐ... సింగరేణి క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న ఉద్యోగులు లేని ఇళ్లల్లో తాళాలు పగలు కొట్టి చోరీకి పాల్పడ్డ సమాచారం తెలుసుకున్న సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తన సిబ్బందితో హటావోటిన ఆదివారం ఉదయం వెళ్లి క్వార్టర్స్ ను పరిశీలించారు. దొంగతనం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం నుంచి క్లూస్ టీము, వేలిముద్రల నిపుణుల బృందం చోరీకి గురైన క్వార్టర్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ దొంగతనానికి పాల్పడ్డ గుర్తు తెలియని వ్యక్తులు సీసీ కెమెరాలు ఫుటేజేల్ ప్రకారం ముగ్గురు లేదా నలుగురు వ్యక్తులు ఉండొచ్చని సీఐ అనుమానం వ్యక్తం చేశారు. వీరిని పట్టుకోవటానికి ఎస్ఐ ఆధ్వర్యంలో 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఐ శ్రీహరి ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. గతంలో ఒక దప ఇదే తరహాలో దొంగతనాలకు పాల్పడ్డ సంఘటన దృష్ట్యా ఇళ్లల్లో కుటుంబీకులు జాగ్రత్త పడ్డారని తక్కువ మొత్తంలోనే చోరీకి గురైనట్లు సిఐ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తునట్లు సిఐ శ్రీహరి తెలిపారు.

## ప్రతి ఒక్కరు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- మణుగూరు పట్టణ కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం**




మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు పట్టణ కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్దంగా ఉండాలన్నారు. ప్రతిగ్రామంలో ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ప్రజాసంక్షేమ పథకాలు అందేలా కృషిచేయాలన్నారు. తొలుత నాయకులకు, కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, యూత్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి బోనమెత్తిన ఏఎంసి భాగం

కల్లూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:



పట్టణంలో రామనగర్ కాలనీ నందు కాలని వాసులు శ్రావణ మాసంలో పవిత్రంగా జరుపుకొనే ముత్యాలమ్మ తల్లి పండుగ వేడుకల్లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ చౌదరి పాల్గొని వారి ఆచారాల్లో అనుసారంగా కాలనీ మహిళలతో కలిసి తల్లికి మొక్కి బోనమెత్తారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కుంచాల వీరయ్య, గురవయ్య,తమ్మిశెట్టి దుర్గారావు తదితరులు వచ్చిన కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో లక్కినేని కృష్ణ, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, ఏనుగు సత్యంబాబు, మైనార్టీ నాయకులు ఎస్కే ఉస్మాన్, పెద్దబోయిన శ్రీను, తురాబ్ అలీ, రాజబోయిన శ్రీను, పొన్నూరు వెంకటేశ్వరరావు, పసుపులేటి శ్రీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి



**కల్లూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:** కల్లూరు మండలం, కొర్లగూడెం గ్రామ వాస్తవులు గుంజి భూషణం, తిరుపతమ్మల కూతురు అల్లుడు చి. స్వాతి వెడ్స్ శ్రీహర్ష వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, కొర్లగూడెం, కల్లూరు మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రైతు భీమా కొరకు దరఖాస్తు చేసుకోండి

**- మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవిఎస్. ప్రసాదరాజు**

పెనుబల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త: కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు రైతుభీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవిఎస్. ప్రసాదరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 జూన్ 5 లోపు భూ భారతి పోర్టల్ ద్వారా ధృవీకరించిన నూతన పట్టాదార్ పాస్ బుక్/ఆర్ఎఫ్ ఆర్ పట్టా పొంది ఉన్న రైతులు రైతు భీమా కొరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తు సమర్పించడానికి రైతు వయస్సు ఆధార్ కార్డును అనుసరించి 1859 సంవత్సరాల మధ్య ఉండాలని (14081966 నుండి 14082007) మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే సంబంధిత ఏఈఓను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సమర్పించడానికి ఆఖరి తేది ఆగస్టు 13, 2025 దరఖాస్తు ఫారంతో పాటు భూమి పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు, నామినీ యొక్క ఆధార్ కార్డు జతపరచి రైతు స్వయంగా వచ్చి సమర్పించాలని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు వారి వివరాలను సరిచేసుకుని, ఏవేని మార్పులు చేర్పులు లేదా నామిని మార్పు మొదలైనవి ఉంటే ఆగస్టు 12, 2025 లోగా ఏఈఓలను సంప్రదించాలని ఏఓ తెలిపారు.




# నెల నెలా ఉచిత వైద్య శిభిరం విజయవంతం



*నేలకొండపల్లి ఆగస్టు 10 (ప్రభాతవార్త*

:సిపియం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపియం పార్టీ కార్యాలయం నందు జరిగిన 32వ నెల నెలా వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 102 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. శరత్ మాక్సి విజన్ ఖమ్మం వారిచే 26 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ వ్యాధులకు గాను నెలకు సరిపడా మందులను కేవలం రూ.100 లకే అందించారు. ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపియం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ వినూష యలమద్ది ఎంబీబీఎస్ ఎంబి డీఎం (న్యూరో ఫిజీషియన్), డాక్టర్ గుడిపూడి రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్ బీ (చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు) , డాక్టర్ అడపా జయశ్రీ ఎంబీబీఎస్ ఎంఎస్ ఆప్తమాలజీ (నేత్ర వైద్య నిపుణులు ), వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. బీపీ చెక్ చేసి, మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలతకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు గ్రామ ప్రముఖులు మాటూరి శేషగిరిరావు, స్వర్గీయ సుగుణ దంపతుల కుమారుడు ప్రముఖ వ్యాపారస్తులు, స్థాని శ్రీవాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు మాటూరి సుబ్రహ్మణ్యం అల్పాహారం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు, వాలంటీర్ లు మంకెనపల్లి నరసింహారావు, వల్లంచెట్ల భాస్కరరావు , ఏలూరి కోదండరామారావు , దండా సైదారావు, షేక్.అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం, సామల మల్లికార్జునరావు, డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సిపియం ధర్నా



*నేలకొండపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త:*

కేంద్ర బిజెపి ప్రభుత్వం 42!! శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుని, 9వ షెడ్యూల్ లో చేర్చాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కే.వి రామిరెడ్డి డిమాండ్ చేసారు. బిసి రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ మండల సిపియం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆదివారం నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కే.వి రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు. ముస్లింలు బిసి జాబితాలో చేర్చారని బిజెపి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నదని ఆయన విమర్శించారు. దూదేకుల సాయిబులు, అత్తరు సాయిబులు, గంటల పకీర్లు, సంచార జాతులు చాలా మంది ఎప్పటినుంచో బీసీలుగా ఉన్నారని, ముస్లింల పేరు చెప్పి బీసీలను అణగదొక్కే కుట్రలను బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. బిహార్ లో కేంద్ర ఎన్నికల సంఘం లక్షలాది మంది ఓటర్లను ఓటర్ లిస్టులో నుండి తొలగించటం అన్యాయమని, ఇది అప్రజాస్వామిక చర్య అని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కుమ్మక్కయి బిజెపి మిత్రపక్షాలకి వ్యతిరేకంగా ఓటు వేస్తారని అనుమానంతో ఓటర్ల తొలగింపు ప్రక్రియ చేపట్టిందని, ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని ఆయన అన్నారు. తొలగించిన ఓటర్లను వెంటనే ఓటర్ లిస్టులో నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపియం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు,కట్టెకోల వెంకటేశ్వర్లు, రచ్చ నరసింహారావు, బెల్లం లక్ష్మి, బలుసు ప్రమీల, కాలువ కోటేశ్వరరావు, గడిపూడి స్వామి, షేక్.మెహమూద్, బడేటి నాగేశ్వరరావు, సామల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు ప్రజల కష్ట నష్టాల్లో అండగా ఉంటా...మాజీ ఎమ్మెల్యే కందాళ





*తిరుమలాయపాలెం, ఆగస్టు 10 (ప్రభాత వార్త)*

ప్రజల కష్ట నష్టాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటానని,వెనకడుగు వేసే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు.పాలేరు నియోజకవర్గంలో ఆదివారం ఆయన పర్యటించారు.పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని సోలిపురం గ్రామంలో మందుల రాములు ఇటీవల మరణించగా ఆయన నివాసాన్ని సందర్శించి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుమారులు మందుల మల్సూర్,నాగరాజు లను పరామర్శించి ఓదార్చారు.జూపెడ గ్రామంలో కోట శ్రీనివాస రెడ్డి మాతృమూర్తి కోట రామనర్సమ్మ మొదటి సంవత్సరికానికి హాజరై,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇస్లావత్ తండాలో ఇటీవల మరణించిన ఇస్లావత్ లాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చంద్రుతండా గ్రామానికి చెందిన బోడ శ్రీకాంత్ ఎన్ఐటి అరుణాచల్ ప్రదేశ్,బానోత్ హరీష్ చంద్ర ప్రసాద్ ఐఐటి రూర్కిలో సీటు సాధించారు.ఈ సందర్భంగా కందాళ వారిరువురుని అభినందించి ఒక్కొకరికి పది వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని పలువురికి ఆదర్శంగా నిలవాలని వారికి సూచించారు.అనంతరం తెట్టెలపాడు గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిళ్లగిరి ధనుంజయ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాష బో యిన. వీరన్న, ఉపాధ్యక్షులు బానోతు.రవి(ఆర్మీ రవి)మండల కార్యదర్శి ,మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి,సర్పంచ్ లు బొడ.మంచా నాయక్,బండ్ల.సురేష్,ధరావత్.శ్రీను,మండల నాయకులు కొప్పుల.ఉపేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ధరావతు.శంకర్,నాయకులు రంగా పురం. బాలకృష్ణ గౌడ్,కీసర.సంకీర్త్ రెడ్డి, దొడ్డా.స్టాలిన్ రెడ్డి,లక్ష్మా రెడ్డి, వశపొంగు. మల్లయ్య, సామ.వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై దాడులు చేసిన వైరా ఎస్సై

*వైరా, (ప్రభాతవార్త*

.వైరా మండల పరిధిలో సిరిపురం గ్రామ సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే డంపింగ్ యార్డ్ వద్ద పేకాట ఆడుతున్న 13మంది ని వైరా పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. వైరా ఎస్సై పుష్పాల రామారావు తెలిపిన వివరాలు ప్రకారం ఈరోజు సాయంత్రం విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడులు చేయగా సిరిపురం కేజీ గ్రామానికి మరియు, స్టేజ్ పినపాక గ్రామానికి చెందిన 13 మంది పై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి రూ 4250/ 5 ద్విచక్ర వాహనాలు 2 స్కూటీ లను స్వాధీనం చేసుకొని వారు పై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ వేడుకలు



*నేలకొండపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త*

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ కు ఐద్వా సంఘం నాయకులు రాఖీ కట్టి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఐద్వా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బెల్లం లక్ష్మి, బలుసు ప్రమీల, నాయకులు మున్నంగి లక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కందాళ



*నేలకొండపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త :*

ఇటీవల ముజ్జుగూడెం గ్రామం నందు వివిధ కారణాలతో మృతి చెందిన వారి మృతులను పురస్కరించుకుని ఆదివారం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి మృతుల ఇళ్ళకు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు.మృతులు దండా కమలమ్మ, దండా కార్తీక్ ల చిత్రపటాలకు ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అలాగే, ముజ్జుగూడెం గ్రామంలో జరుగుతున్న వివాహ వేడుకలకు ఆయన హాజరై నూతన వధూవరులు శ్రీను, త్రివేణిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి యన్నబోయిన శ్రీను, పైనంపల్లి, నాచేపల్లి పి.ఏ.సి.ఎస్ ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి రేణుబాబు, షేక్ .హుస్సేన్ , అనగాని నరసింహారావు, కమదన ప్రవీణ్, లింగం యలమంద, కుక్కల సామేలు, మదాసు ఆదాం, సిద్దయ్య పాల్గొన్నారు.

## కామేపల్లి లో ముత్యాలమ్మ తల్లికి బోనాలు

*కామేపల్లి,ఆగస్టు 10 (ప్రభాత వార్త :*

మండల కేంద్రమైన కామేపల్లి లో ఆదివారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రావణమాసం సందర్భంగా హరిజనవాడకు చెందిన మహిళలు,యువజ నులు,గ్రామస్తులు బొడ్డాయిని దర్శించుకొని ముత్యాలమ్మకు బోనాలను సమర్పించారు. మహిళలు బోనాలను తలపై పెట్టుకుని మేళతాళాలతో భారీ ఊరేగింపుగా తరలి వెళ్లి అమ్మ వారికి బోనాలను సమర్పించ డం జరిగినది.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కన్నమాల వెంకన్న,కామ వెంకటేశ్వర్లు, కన్నమాల వెంకటేశ్వర్లు, కన్నమాల ముత్తయ్య,మంద మధు,కన్నమాల రాంబాబు, మేదరి నాగేశ్వరరావు,కామ కళ్యాణ్,కన్నమాల విజయ, మేదర సరిత,కామా భవాని, కన్నమాల బాయమ్మ,కన్నమా ల విజయ,కన్నమాల జ్యోతి, కామ భాగ్యమ్మ,మేదరి వాసు, గడిదేసి మణి,మేదర స్వరూప, కోడి రెక్కల సంధ్య,మేదర శుక్ర గణేష్,కామ సొమ్య, గాజుల వినీల,సాయి ప్రియ, ధరణి తదితరులు పాల్గొన్నా రు.అదేవిధంగా బీసీ కాలనీ వాసులు కూడా ముత్యాలమ్మ తల్లికి బోనాలను సమర్పించా రు. బోనాలతో గ్రామపుర వీధుల్లో ప్రదర్శన నిర్వహిం చారు.

# రేవంత్‌రెడ్డి పెన్షన్ పెంచుడో .. గద్దె దిగి ఇంటికి పోవుడో.. తేల్చుకుందాం

- రేవంత్‌రెడ్డి పెన్షన్ పెంచడు .. కేసీఆర్ అడగడు
- చంద్రబాబును చూసి నేర్చుకోండి
- 20 నెలలు ఎదురుచూశాం .. మా ఓపిక నశించింది
- సెప్టెంబర్ 13వ తేదీన ఛలో హైద్రాబాద్‌కు తరలిరండి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



భద్రాచలం, ప్రభాతవార్త :

పెన్షన్ పెంచుతామని ఆశ చూపి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందని .. 20 నెలలు ఎదురు చూసి ఓపిక నశించిందని .. ఇక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెన్షన్ పెంచుడో .. గద్దె దిగి ఇంటికి పోవుడో తేల్చుకుందామని పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ హక్కుల రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం పట్టణంలో కేకే ఫ్యాలెస్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగులు, వితంతు, ఒంటరి, మహిళ, వృద్ధుల పెన్షన్‌దారుల పెన్షన్ పెంపు మహాగర్జన సన్నాహక సదస్సు కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కాంగ్రెస్ ఎన్నికల ముందు పెన్షన్ లబ్ధిదారులను నమ్మించి మోసం చేశారని, దివ్యాంగులకు రూ.6వేలు ఇస్తామని, వృద్ధులు, వితంతువులకు రూ.4వేలు ఇస్తామని, ఈ నెల మాకు ఓట్లేయ్యండి... కేసీఆర్‌ను గద్దె దించండి .. వచ్చే నెలలో మీకు పెన్షన్ పెంచుతామని చెప్పారని, అది నమ్మిన లబ్ధిదారులు ఓటు వేస్తే అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంచలేదని మండిపడ్డారు. దీని వల్ల లబ్ధిదారులకు దక్కాల్సిన నెలకు రూ.1000కోట్లు, 20 నెలల్లో రూ.20 వేలకోట్లు డబ్బును దోచి రైతు రుణాల పేరుతో భూస్వాములకు కట్టబెట్టారని ఆరోపించారు. ఇటువంటి తరుణంలో 20 నెలలు పెన్షన్ లబ్ధిదారులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ పార్టీ అడిగిన పాపాన పోలేదన్నారు. ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకు వెళ్ళట్లేదని, ప్రజల్లోకి రావడం లేదని, అత్యంత పేద ప్రజల సమస్యలను ఎజెండాగా తీసుకుని మాట్లాడట్లేదని దుయ్యబట్టారు. మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళముందు కనిపిస్తున్నా ప్రశ్నించే ప్రతిపక్షం తెలంగాణలో లేకుండా పోయిందని వాపోయారు.



తెలంగాణ రాష్ట్రంలో 2023లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే.. ఆంధ్ర రాష్ట్రంలో 2024లో ఎన్నికలు జరిగాయని, ముందు ఎన్నికలు జరిగిందని తెలంగాణలోనేనని, మరి అక్కడ పెరిగిన పెన్షన్, ఇక్కడ ఎందుకు పెరగడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీని ఆంధ్ర రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎలా నిలబెట్టుకున్నాడో .. ఆయన్ని చూసి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాలని కోరారు. కాబట్టి అత్యంత పేదవర్గాల కుటుంబ బిడ్డగా మా పాత్ర మేము పోషించి పెన్షన్ పెంచే విధంగా మా పోరాటం కొనసాగించడం కోసమే సన్నాహాక సభలు జరుగుతున్నాయన్నారు. సెప్టెంబర్ 13వ తేదీన ఛలో హైద్రాబాద్‌కు పిలుపునిచ్చామని, దివ్యాంగులు, తదితర పెన్షన్‌దారులతో మహాధర్నా నిర్వహించబోతున్నామని ఈ మహాగర్జనకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావాలని, లేదంటే 20 నెలలు కాలం వెళ్ళదీసిన కాంగ్రెస్ ప్రభుత్వం .. ఇంకా తాత్సారం చేస్తుందని, అడిగే ప్రతిపక్షం అడగదని, కావున మన సమస్యలు మనం పరిష్కరించుకునే విధంగా మన పోరాటం సాగించుకునే పెన్షన్ సాధించుకునే దిశగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఎమ్మార్పీఎస్ భద్రాద్రికొత్తగూడెం ఇంచార్జ్ ములకలపల్లి రవి, జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్యవాణి, భద్రాచలం మండల అధ్యక్షుడు బొక్క వినీష్, మండల ఇంచార్జ్ కనుకు శ్రీనివాస్, సీనియర్ నాయకుడు బొక్క రాంబాబు, ఎంఎంఎస్ మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని, ఎమ్మెర్పీ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, పెన్షనర్సు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతవాసులకు అరుదైన వైద్యం...

- కార్పోరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడం అభినందనీయం
- మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలు
- కేసీవోఏ క్లబ్‌లో ఉచిత గుండె సంబంధిత మెగా వైద్య శిబిరం
- ప్రారంభించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీలు

కొత్తగూడెం, ఆగస్టు 10 – ప్రభాతవార్త:

ఏజెన్సీ ప్రాంత వాసులకు అరుదైన వైద్యం అందించేందుకు సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకొని, దాన్ని ఆచరణలో పెట్టి ముందుకు రావడం నిజంగా అభినందనీయమని, ఏజెన్సీ వాసులకు గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న నిర్వాహకులను స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు అభినందించారు. స్థానిక కొత్తగూడెం కేసీవోఏ క్లబ్‌లో ఐఎంఏ సహకారంతో హైదరాబాద్ కేఆర్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో డాక్టర్ సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపును ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావ్, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజులు ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ సూర్య ప్రకాశరావు గత మూడు దశాబ్దాలుగా కొత్తగూడెం, పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని, సింగరేణి, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల ప్రజలకు ఆయన సేవలు సుపరిచితులని, గిరిజన, మారుమూల ప్రాంతాలు, అలాగే పారిశ్రామిక ప్రాంతాతల ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఆయనకు అత్యంత ప్రీతిపాత్రమైన విషయమని అన్నారు. బైపాస్ సర్జరీ లేకుండానే యువకుల్లో వంద శాతం గుండె బ్లాక్‌లను తొలగించగల ఒక ప్రత్యేకమైన పద్దతిలో చికిత్స చేయడంలో డాక్టర్ రావు అగ్రగామిగా ఉన్నారన్నారు. ఆయన ఈ విషయంపై విస్తృత పరిశోధనలు ఏసి 2004 నుంచి ఇండో జపనీస్ సీటీవో క్లబ్, కాక్టో, వీఎస్‌పీ, సీపీఐ అకాడమీలలో వర్క్‌షాపులు నిర్వహించి భారతదేశంలో 5 వేల మందికి పైగా కార్డియాలజిస్టులకు శిక్షణ ఇచ్చారన్నారు. 2004 నుంచి డాక్టర్‌రావు 45 వేలకు పైగా ట్రాన్స్‌రాడియల్ ప్రొసీజర్స్ విజయవంతంగా నిర్వహించి ఈ పద్దతిలో అనేక మంది కార్డియాలజిస్టులకు శిక్షణ ఇచ్చారని, దేశంతో పాటు ఆసియా పసిఫిక్ దేశాలలోని రోగులకు కూడా ఆయన తన సేవలను అందిస్తున్నారు. ఇంతటి గొప్ప వైద్య బృందం కొత్తగూడెం రావడం నిజంగా జిల్లా వాసుల అదృష్టమని అన్నారు. ఈ క్యాంపులో ఈసీజీ, 2డీ ఎకో, జీఆర్‌బీఎస్, లిపిడ్ ప్రొఫైల్, బీపీ, కన్సల్టేషన్ తదితర సేవలు అందించారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి వరకు వైద్య సేవలు అందించారు. క్యాంపు నిర్వాహకులు డాక్టర్ వి.సూర్యప్రకాశ్‌రావు, స్థానిక వైద్యులు నాగరాజు, బీఎస్ఎన్ఎల్ రాంచందర్‌రావు, కేర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ కంతులాల్ షా, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టరన శ్రీవాత్సవ, డాక్టర్ రాహుల్, డాక్టర్ సదత్ అహ్మద్, డాక్టర్ ఈషా సింగ్, డాక్టర్ ఓంకార్‌లు తదితరులు పాల్గొన్నారు.




# మినీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాబుక్యాంప్, ఛమన్‌బస్తి, బర్మా క్యాంపు పరిసర ప్రాంత ప్రజలకు సామాజిక, సాంస్కృతిక, కుటుంబ అవసరాల కోసం ఒక సమగ్ర వేదిక అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొల్ల శ్రీను (ముక్కెర శ్రీనివాస్ యాదవ్) స్వయంగా ప్రణాళిక రూపొందించి జీఎస్ ఏసీ మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టారు. ఈ ఫంక్షన్ హాల్ పూర్తిగా ప్రజాసేవా దృక్పథంతో, స్థానికులకు అందుబాటు ధరల్లో ఉపయోగించుకునే విధంగా సౌకర్యాలను కల్పిస్తూ నిర్మించబడింది. ఆదివారం ఈ జీఎస్ మినీ ఫంక్షన్ హాల్‌ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో నివసించే సాధారణ ప్రజలకు వివాహాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సమావేశాలు వంటి విభిన్న సందర్భాల్లో ఈ మినీ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుంది. "ప్రజల అవసరాలను గుర్తించి, సేవా భావంతో ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసిన గొల్ల శ్రీను కృషి ప్రశంసనీయం. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని నమ్ముతున్నాను" అని పేర్కొన్నారు. ఈ ఫంక్షన్ హాల్‌లో సమృద్ధిగా సీటింగ్ సౌకర్యం, విద్యుత్, లైటింగ్ సదుపాయాలు, తాగునీటి వసతి, వంటగది సదుపాయాలు, వర్షాకాలంలో కూడా సౌకర్యవంతంగా కార్యక్రమాలు నిర్వహించుకునే విధమైన నిర్మాణం కల్పించబడింది. స్థానిక ప్రజలు ఈ వేదిక ద్వారా తక్కువ ఖర్చుతో అన్ని రకాల సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, జేబి శౌరి, ఉకంటి గోపాలరావు, న్యాయవాది మారపాక రమేష్ కుమార్, చీకటి కార్తీక్, రహమాన్, రజాక్, చిలకరవి, గాజుల వినోద్, చింతకాయల కిరణ్, శివ, గుంటి కుమారస్వామి, మీడిదొడ్డి సంపత్, ఆఫ్జాల్ యువజన నాయకులు పాల్గొన్నారు.